RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in



హైదరాబాద్ | 10 డిసెంబర్ 2025 బుధవారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:160

# తెలంగాణ మట్టికి గొప్ప చైతన్యం ఉంది..

## తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2025 ముగింపు కార్యక్రమంలో రేవంత్ రెడ్డి




జల్, జంగిల్, జమీన్ అని కొమురం భీమ్ పోరాడిన గడ్డ ఇది

భూమి కోసం భుక్తి కోసం విముక్తి కోసం సాయుధ రైతాంగ పోరాటంలో ఎంతో మంది నేలకొరిగిన చరిత్ర ఈ ప్రాంతానిది

స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమాన అవకాశాల కోసం తెలంగాణ ఎదురుచూస్తోంది

తెలంగా ప్రజలు కోరుకున్న స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమాన అవకాశాలు అందించేందుకు తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ ను తీసుకొచ్చాం

2034 నాటికి 1 ట్రిలియన్ డాలర్లు, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ లక్ష్యంగా విజన్ డాక్యుమెంట్ ను రూపొందించాం

ఇది నాలుగు గోడల మధ్య కూర్చుని తయారు చేసింది కాదు.. నాలుగు కోట్ల ప్రజల అభిప్రాయాలు తీసుకుని తయారు చేసింది

ఆనాడు ఎడ్యుకేషన్, ఇరిగేషన్ కు జవహర్ లాల్ నెహ్రూ ప్రాధాన్యత ఇచ్చారు

ఇప్పుడు మేం ఎడ్యుకేషన్, ఇరిగేషన్, కమ్యూనికేషన్ నినాదంతో ముందుకు వెళ్తున్నాం

పేదరిక నిర్మూలన, నాణ్యమైన విద్య, యువతకు ఉపాధి అందించాలనే సంకల్పంతో ముందుకు వెళ్తున్నాం

పేదలకు సంక్షేమ ఫలాలు అందించాలన్నదే మా ఆకాంక్ష

కొందరికి పేదరికం ఎక్స్కర్షన్ లాంటిది.. కానీ నాకు పేదరికం ఏంటో తెలుసు

నేను గ్రామీణ ప్రాంతం నుంచి ప్రభుత్వ పాఠశాలల్లోచదువుకుని వచ్చా..

నాకు పేదలు, దళితులు, ఆదివాసీలతో మంచి అనుబంధం ఉంది.

పేదల కష్టాలు తెలిసినవాడిగా ప్రతీ పేదవాడికి సంక్షేమం అందించాలన్నదే నా తపన

విద్యార్థి దశలోనే కులవివక్షను నిర్మూలించేందుకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓసీ, మైనార్టీ లకు ఒకే చోట విద్యను అందించేందుకు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మిస్తున్నాం

ఇది మేం ఖర్చుగా భావించడంలేదు.. ఇది తెలంగాణ భవిష్యత్ కు పెట్టుబడిగా భావిస్తున్నాం

నాణ్యమైన విద్య, స్కిల్స్ లేకపోవడంతో నిరుద్యోగం పెరుగుతోంది

అందుకే యువతలో నైపుణ్యం పెంపొందించేందుకు స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేసుకున్నాం

ఒలంపిక్స్ లక్ష్యంగా స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేసుకుంటున్నాం

అట్టడుగు వర్గాల, పేదల అభివృద్ధి కోసమే ఈ తెలంగాణ రైజింగ్-2047 విజన్ డాక్యుమెంట్

## విజన్ డాక్యుమెంట్ సకల వర్గాల సమిష్టి కృషి..

## తెలంగాణ జీవ పత్రం

వార్తా 2 లో

గ్లోబల్ సమ్మిట్ ముగింపు సభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

సోనియా గాంధీ సాహసోపేత నిర్ణయం తెలంగాణ భవిష్యత్తు ఆశయాలను నిర్దేశిస్తుంది

గ్లోబల్ సమ్మిట్ ద్వారా తెలంగాణ ఆశయాలకు వేదికను నిర్మించాం

సమ్మిట్ లో విద్యుత్ వినియోగదారుడు గా కాదు ఉత్పత్తిదారుడుగా మారాలన్న సంకల్పాన్ని చూశాను

**డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు**



## అందుబాటులో గృహ నిర్మాణ విధానం - 2047

వార్తా 2 లో

ప్రతి కుటుంబానికి సొంతిల్లు ప్రభుత్వ సంకల్పం

గృహ నిర్మాణంపై సమగ్ర విధానం రూపకల్పన

ఔటర్ రింగ్ రోడ్, రీజినల్ రింగ్ రోడ్డు మధ్యలో అఫర్డ్ బుల్ హౌసింగ్

రాష్ట్రంలో ప్రాంతాల వారీగా వ్యూహాలు.

సమ్మిట్లోసరికొత్త ఆలోచనలకు స్వాగతం పలికిన

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



## భారత్ ఫ్యూచర్ సిటీతో 13 లక్షల మందికి ఉద్యోగాలు:మంత్రి దుద్దళ్ల శ్రీధర్ బాబు.

**13,500 ఎకరాల్లో భవిష్యనగరం, 9 లక్షల జనాభాకు ఆవాసం.**

**ఆరు అర్బన్ జిల్లాలుగా ఏర్పాటు.**



దేశీయ, అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించే ప్రపంచ స్థాయి నగరంగా భారత్ ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేయనున్నట్టు ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. అద్భుతమైన మౌలిక వసతులతో ఏర్పాటయ్యే ఈ నగరాన్ని 13,500 ఎకరాలలలో జీరో కార్బన్ సిటీగా రూపొందించనున్నట్టు తెలిపారు. 'భారత్ ఫ్యూచర్ సిటీ, యాజ్ ఏ మ్యాగ్నెట్ ఫర్ 3 ట్రిలియన్ డాలర్స్ తెలంగాణా' అనే అంశంపై ప్రభుత్వ ప్రణాళికలను మంగవారం నాడు ఆయన గ్లోబల్ సమ్మిట్ లో వివరించారు. భవిష్యత్ నగరాన్న ఆరు అర్బన్ జిల్లాలుగా అభివృద్ధి చేయనున్నట్టు ఆయన తెలిపారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, హెల్త్ సిటీ, ఎంటర్ టెయిన్ మెంట్, క్రీడలు, డేటా సెంటర్స్, అంతర్జాతీయ స్థాయి ఉన్నత విద్యా సంస్థల జిల్లాలుగా మొత్తం ఆరింటిని నెలకొల్పనున్నట్టు శ్రీధర్ బాబు చెప్పారు. ఇక్కడ ఏర్పాటయ్యే వివిధ పరిశోధన సంస్థలు, గ్రీన్ ఫార్మా, మ్యాన్యుఫాక్చరింగ్, ఎంటర్ టెయిన్ మెంట్ జోన్ల ద్వారా మొత్తం 13 లక్షల మందికి ఉద్యోగాలు దొరుకుతాయి. 9 లక్షల జనాభా కోసం నివాస గృహాల సముదాయాలు ఏర్పాటు చేస్తాం. నిర్మాణరంగంలో ఉన్నవారు వీటిని అభివృద్ధి చేస్తారు. మరో నెల రోజుల్లో యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ కార్యక్రమాలు ప్రారంభమవుతాయి. డేటా సెంటర్ల కోసం 400 ఎకరాలు కేటాయిస్తున్నాం. వచ్చే ఫిబ్రవరి చివరలో ఇక్కడ నిర్మాణాలు మొదలవుతాయి.

ఎంటర్ టెయిన్ మెంట్ జోన్ (డిస్ట్రిక్ట్ ) లో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన కన్ వెన్షన్ సెంటర్లు ఏర్పాటు చేస్తాం. అడ్వెంచర్ కేంద్రాలు, స్టార్ హొటళ్లు నిర్మిస్తాం.ఫ్యూచర్ సిటీ అంతా ఒక ఆర్కిటెక్చరల్ అద్భుతంగా నిలుస్తుంది.

భవిష్యత్తు అవసరాలకు సరిపోయే అత్యాధునిక రవాణా వ్యవస్థను ఏర్పాటు చేస్తాం.

అర్బన్ ఫారెస్టులతో అంతా పచ్చదనం పర్చుకుని కనిపిస్తుంది.వన్ తారా వన్య ప్రాణుల సంరక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి రిలయన్స్ ఫౌండేషన్ ఒప్పందం కుదుర్చుకుంది.

సిఎం రేవంత్ రెడ్డి ఆకాంక్షలకు అనుగుణంగా ఈ జీరో కార్బన్ సిటీ ప్రపంచంలోనే ప్రఖ్యాత నగరంగా భాసిల్లుతుంది.

ఇక్కడ కురిసే ప్రతి వర్షం చుక్క ఇక్కడే ఇంకిపోయేలా రెయిన్ హార్వెస్టింగ్ జరుగుతుంది. భూగర్భ జలాలకు కొదవ లేకుండా చేస్తాం.

లైఫ్ సైన్సెస్, ఎలక్ట్రిక్ వాహనాల రంగాల్లో నూతన పరిశోధనలు, మ్యాన్యుఫ్యాక్చరింగ్ కేంద్రాలు ఉంటాయి.

## తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ వేదిక పై నుంచి జిల్లాల కలెక్టరేట్లలోని తెలంగాణ తల్లి విగ్రహాలను వర్చువల్ గా ఆవిష్కరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



గ్లోబల్ సమ్మిట్ వేదికగా జిల్లాల్లోని కలెక్టరేట్ల పరిధిలోని తెలంగాణ తల్లి విగ్రహాలను వర్చువల్ గా ఆవిష్కరించుకోవడం సంతోషకరం

నాలుగు కోట్ల ప్రజల అకాంక్షలను గుర్తించి యూపీఏ ప్రభుత్వం డిసెంబరు 9 న తెలంగాణ ఏర్పాటును ప్రకటించింది

ప్రత్యేక తెలంగాణలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం గతేడాది డిసెంబర్ 9 న సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించింది

ఎన్ని అడ్డంకులు, ఆటంకాలు ఎదురైనా సోనియా గాంధీ గారు తెలంగాణ ఇచ్చారు

సోనియా గాంధీ గారి జన్మదినం డిసెంబరు 9 నే%ా% అందుకే ప్రతి ఏడాది డిసెంబర్ 9 ని తెలంగాణ తల్లి ఆవిర్భావ దినోత్సవం, సోనియా గాంధీ గారి పుట్టినరోజు జరుపుకోవడం మన అందరికీ సంతోషదాయకం

## విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో రికార్డు స్థాయిలో పెట్టుబడులు,ఉపాధి ఒప్పందాలు

**గ్లోబల్ సమ్మిట్ లో 3,24,698 లక్షల కోట్ల పెట్టుబడులకు సంబంధించి ఒప్పందాలు..1,40,500 మంది యువతకు ఉపాధి**

**రెండు రోజుల్లో సీఎం, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో ఒప్పందాలు**



పెట్టుబడులకు స్వర్గ ధామం తెలంగాణ అని డిప్యూటీ సీఎం, విద్యుత్తు, ఆర్థిక మరియు ప్రణాళిక శాఖ మంత్రి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు గత కొద్దిరోజులుగా తన శాఖ సిబ్బందితో గ్లోబల్ సమ్మిట్ లో పెద్ద ఎత్తున పెట్టుబడులు ఆకర్షించేందుకు, తెలంగాణ యువతకు ఉపాధి కల్పించేందుకు పకడ్బందీ ప్రణాళిక రూపొందించారు. ఆ మేరకు తన శాఖ పరిధిలోని ఉన్నతాధికారులతో పలుమార్లు సమీక్ష సమావేశాలు నిర్వహించి ఒప్పందాలకు సంబంధించిన ప్రగతిని తాను స్వయంగా పర్యవేక్షించారు. ఫలితంగా గ్లోబల్ సమ్మిట్ లో రెండు రోజుల వ్యవధిలో 3.24 లక్షల కోట్ల ఒప్పందాలు జరిగాయి. ఈ ఒప్పందాల ద్వారా రాష్ట్రంలోని 1,40,500 మంది తెలంగాణ యువతకు ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. తెలంగాణ జెన్కో, రెడ్కో మరియు సింగరేణి సంస్థలు వివిధ కంపెనీలతో ఒప్పందాలు కుదుర్చుకున్నాయి.

ప్రజాబలం

10 డిసెంబర్ 2025 బుధవారం

# రుణాల రద్దు ఎన్నాళ్లు... ఎన్నేళ్లు

ఈమధ్య కాలంలో బ్యాంకులు తరచుగా వార్తల్లోకొస్తున్నాయి. హెడ్‌లైన్స్‌గా మారుతున్నాయి. దానికి ముఖ్యమైన కారణం.. మొండి బకాయిలు. బ్యాంకింగ్ భాషలో ఎన్‌పీఏ.. నాన్ పెర్ఫార్మింగ్ అసెట్స్ అంటారు. ఈ వారం లబ్ డబ్బులో ఎన్‌పీఏ గురించి తెలుసుకుందాం.బ్యాంకులు అనేక విధాలుగా లోన్లు ఇస్తూ ఉంటాయి. పెద్ద మొత్తంలో లోన్లు తీసుకుని అవి ఎగొట్టి కొందరు, బకాయిలు తీర్చే స్థోమత లేక కొందరు... ఇలా చాలామంది బ్యాంకులకు మోత మోగిస్తున్నారు. వీటినే మొండి బకాయిలు అంటారు. అయితే రిజర్వు బ్యాంకు చెబుతున్న దాని ప్రకారం బ్యాంకులకు తామిచ్చిన రుణాలకు వాయిదాలు తిరిగి రాకపోతే వాటిని ఎన్‌పీఏ అంటారు.2008 సెప్టెంబర్‌లో భారతదేశంలో మొండి బకాయిల విలువ రూ. 53,917 కోట్లు ఉండగా పది సంవత్సరాలకు.. అంటే 2018 నాటికి రూ. 8,40,958 కోట్లకు అమాంతం పెరిగిపోయింది.ఏకంగా ఎనిమిది లక్షల కోట్ల రూపాయలు. దేశంలోని 21 ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో ఇదీ పరిస్థితి. ఇంత డబ్బు ఉంటే దేశంలో ఉన్న రైతులకు చాలా వరకు రుణ మాఫీ చేసేయొచ్చు. తాగునీటికి కటకటా అంటున్న ప్రజలకు ప్రతి రోజూ మంచి నీరు సరఫరా చేయొచ్చు.సామాన్యుల ఊహకు కూడా అందనంత అప్పులు తీసుకుని వాటిని ఎగ్గొట్టేసి ఏ విదేశాలకో వెళ్లి సెటిల్ అయిపోతే బ్యాంకులు మాత్రం ఏం చేస్తాయి లెండి! ఎవరైనా ఏ లక్ష రూపాయలో లోన్ తీసుకుని నిజంగానే డబ్బు లేక వాయిదాలు కట్టలేకపోతే వాళ్ల మీద మాత్రం బ్యాంకులు తమ ప్రతాపం చూపిస్తాయి!!బ్యాంకుల మొండి బకాయిలకు ముఖ్య కారణం పరిశ్రమలు. ఇంతకుముందు నేను చెప్పినట్టు కొంతమంది బడా పారిశ్రామికవేత్తలు బ్యాంకుల నుంచి లోన్లు తీసుకుని తుర్రుమన్నారు. ఇక స్టీల్ కంపెనీలు నష్టాల్లో ఉండడంతో వారి నుంచి కూడా తిరిగి ఆ డబ్బు రావట్లేదు. వ్యవసాయ రంగం, సేవల రంగం కూడా బ్యాంకులను మూడు చెరువుల నీళ్లు తాగిస్తున్నాయి.దేశంలోని ప్రభుత్వ రంగ బ్యాంకులు కీలక నిర్ణయం తీసుకున్నాయి. గత అయిదున్నరేళ్లలో ఏకంగా రూ. 6.15 లక్షల కోట్ల మేర రుణాల్ని రైటాఫ్ చేశాయి. సాంకేతికంగా రద్దు చేశాయని చెప్పొచ్చు. ఈ మేరకు పార్లమెంటులో.. కేంద్ర మంత్రి పంకజ్ చౌధరి వెల్లడించారు. అయితే ఇది రుణమాఫీ కాదని.. బకాయిల వసూలు ప్రక్రియ కొనసాగుతుందని స్పష్టం చేశారు.5 ఆర్థిక సంవత్సరాలు సహా ఈ ఆర్థిక సంవత్సరం సెప్టెంబర్ వరకు.. అంటే మొత్తంగా అయిదున్నర సంవత్సరాల్లో ప్రభుత్వ రంగ బ్యాంకులు లక్షల కోట్ల మేర రుణాల్ని సాంకేతికంగా రద్దు చేశాయి. అంటే లోన్ రైటాఫ్ చేశాయన్నమాట. ఈ మేరకు కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌధరి ఈ విషయాల్ని పార్లమెంటులో వెల్లడించారు. ఏకంగా రూ. 6,15,647 కోట్లు లేదా రూ. 6.15 లక్షల కోట్ల రుణాల్ని రైటాఫ్ చేసినట్లు తెలిపారు. రుణాల రైటాఫ్ రుణ మాఫీ కిందికి రాదని.. ఇది ఆర్థిక పరమైన ప్రక్రియ మాత్రమేనని మంత్రి పేర్కొన్నారు.సాధారణంగా రైటాఫ్ అంటే.. ఆర్బీఐ మార్గదర్శకాలు, బ్యాంక్ బోర్డులు ఆమోదించిన విధానాల ప్రకారం.. నిరర్థక ఆస్తులుగా మారిన నాలుగేళ్లకు.. పూర్తి కేటాయింపులు చేసినటువంటి రుణాల్ని బ్యాంకులు తమ బ్యాలెన్స్ షీట్ నుంచి తొలగించేందుకు ఇలా రైటాఫ్ చేస్తాయి. మరో సులభ భాషలో చెప్పాలంటే.. బ్యాంక్ లేదా ఆర్థిక సంస్థ ఏదైనా.. బకాయి ఉన్న లోన్‌ను తిరిగి వసూలు చేయడం దాదాపు అసాధ్యం అని నిర్ధరించినప్పుడు.. ఆ లోన్ మొత్తాన్ని తమ అకౌంటింగ్ పుస్తకాల నుంచి అధికారికంగా తొలగిస్తుంది.లోన్ రైటాఫ్ అంటే సదరు రుణ గ్రహీతకు మాఫీ ఇచ్చినట్లు కాదు. ఇప్పటికీ సదరు రుణ గ్రహీత తిరిగి చెల్లించాల్సిన బాధ్యత ఉంటుంది. బ్యాంకులు తమ బ్యాలెన్స్ షీట్‌ను క్లియర్‌గా ఉంచుకునేందుకు.. మొండి బకాయిల భారం తగ్గించుకునేందుకు ఈ చర్య చేపడతాయని చెప్పొచ్చు. రైటాఫ్ చేసినప్పటికీ.. రుణ గ్రహీత క్రెడిట్ స్కోరుపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతుంది. ఇది భవిష్యత్తులో వారికి లోన్లు అందకుండా అడ్డుకుంటుంది.ఇదే విషయాన్ని కేంద్ర మంత్రి వెల్లడించారు. రైటాఫ్ చేసినప్పటికీ.. బ్యాంకులు రుణాల వసూలు ప్రక్రియ కొనసాగిస్తాయని.. ఇక్కడ రుణ వసూలు ట్రైబ్యునల్స్, నేషనల్ లా కంపెనీ ట్రైబ్యునల్ వంటి చట్టపర మార్గాల ద్వారా.. లోన్ రికవరీ ఏజెంట్ల ద్వారా ఆ మొత్తాన్ని రాబట్టుకునేందుకు ప్రయత్నిస్తాయని పంకజ్ చౌధరి పేర్కొన్నారు. ఇక గత ఐదు సంవత్సరాలలో చూస్తే.. రైటాఫ్ చేసిన రుణాల నుంచి ప్రభుత్వ రంగ బ్యాంకులు కేవలం రూ. 1.65 లక్షల కోట్లను మాత్రమే రికవరీ చేసుకోగలిగాయి.పెద్ద మొత్తంలో లోన్ రైటాఫ్ చేసినప్పటికీ.. ప్రభుత్వ రంగ బ్యాంకుల ఆర్థిక పరిస్థితి మెరుగ్గానే ఉందని.. ఇటీవలి కాలంలో మరింత మెరుగైందని కేంద్ర మంత్రి వెల్లడించారు. 2022-23 ఆర్థిక సంవత్సరం నుంచి ప్రభుత్వ బ్యాంకులకు.. ప్రభుత్వం ఎలాంటి మూలధన సాయం అందించలేదని ఆయన తెలిపారు. ప్రస్తుతం ఆ బ్యాంకులు తమ మూధన అవసరాల్ని తీర్చుకునేందుకు మార్కెట్ సహా ఇతర వనరులపై ఆధారపడుతున్నాయన్నారు. ఈక్విటీ, బాండ్లను జారీ చేయడం ద్వారా ప్రభుత్వ బ్యాంకులు 2022-25 మధ్య కాలంలో రూ. 1.79 లక్షల కోట్లను సమీకరించినట్లు తెలిపారు. బ్యాంకింగ్ మోసాల్లో మోసగాళ్లు రూ. 3,588.22 కోట్లు కొల్లగొట్టగా.. రూ. 238 కోట్లు వసూలైనట్లు మంత్రి వివరించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం దేశీయ బ్యాంకింగ్ వ్యవస్థలో మొండి బకాయిలు 2.3 శాతం వరకు పెరిగే వీలున్నదని ప్రముఖ భారతీయ రేటింగ్ ఏజెన్సీ ఇక్రా తాజాగా అంచనా వేసింది. నిజానికి బ్యాంకుల ఎన్‌పీఏలు గత కొన్నేండ్లుగా క్రమంగా తగ్గుతూ వస్తున్నాయి.ఈనేపథ్యంలో ఇక్రా అంచనా ప్రాధాన్యాన్ని సంతరించుకుంటున్నదిప్పుడు. 2021 నుంచి 2025 వరకు ప్రభుత్వ రంగ బ్యాంకుల ఎన్‌పీఏలు 9.11 శాతం నుంచి 2.58 శాతానికి తగ్గుముఖం పట్టాయి. ఈ క్రమంలో ఇవి మళ్లీ బాగానే పెరగవచ్చని ఇక్రా అంటున్నది.ఈ ఆర్థిక సంవత్సరం బ్యాంక్ రుణ వృద్ధి 10.7 శాతం నుంచి 11.5 శాతానికి పెరగొచ్చని ఇక్రా అంచనా వేస్తున్నది. వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) సంస్కరణలు, పండుగ సీజన్ కలిసొచ్చి క్రెడిట్‌కు డిమాండ్ ఏర్పడిందని చెప్తున్నది. ఆర్బీఐ ద్రవ్యసమీక్షలో తీసుకున్న నిర్ణయాలతో బ్యాంకింగ్ వ్యవస్థలోకి అదనపు నిధులు రావడం కూడా రుణాల వృద్ధికి దోహదం చేసే అంశమేనని పేర్కొన్నది. కాగా, రిటైల్, సూక్ష్మ, చిన్న, మధ్యతరహా సంస్థ (ఎంఎస్‌ఎంఈ)ల నుంచి రుణాలకు డిమాండ్ ఉంటున్నదని చెప్పింది.

# విజన్ డాక్యుమెంట్ సకల వర్గాల సమిష్టి కృషి..

## తెలంగాణ జీవ పత్రం

## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

"తెలంగాణ రైజింగ్ 2047" విజన్ రూపకల్పనలో చూపిన నిజమైన భాగస్వామ్య భావానికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఇది కొద్ది మంది గదిలో కూర్చొని చేసిన పని కాదు, విస్తృతమైన, వైవిధ్యమైన వర్గాల జ్ఞానం, ఆశయాలు కలిసిన సమిష్టి సృష్టి, ఈ విజన్ పత్రం ఒక శాఖ పని కాదు, ఒక నిపుణుల బృందం రాసింది కాదు. నెలల తరబడి ఫీల్డ్ పర్యటనలు, ప్రజా చర్చలు, స్థానికుల అభిప్రాయాలు ఇవన్నీ కలసి రూపొందిన జీవ పత్రం ఇది అని డిప్యూటీ సీఎం వివరించారు.

రాష్ట్ర మంత్రులు లక్ష్యాన్ని స్పష్టంగా చెప్పారు,

అధికారులు భూమ్మీదున్న వాస్తవాలను తీసుకొచ్చారు,

చింతన నాయకులు, విద్యావేత్తలు మేధోపరమైన లోతు అంశాలను జోడించారు,

అత్యంత ముఖ్యంగా రైతులు, యువత, వ్యాపారులు, కూలీలు వేలాదిగా తమ భవిష్యత్తు గురించి ఆశలు, సూచనలు పంచుకున్నారు అని డిప్యూటీ సీఎం అన్నారు.

అలాగే ఈ పత్రాన్ని తుది రూపంలోకి తీసుకురావడంలో సహకరించిన నీతి ఆయోగ్ ఉపాధ్యక్షులు డా. సుమన్ బెర్రీ గారికి, సీఈఓ గారికి, నీతి ఆయోగ్ అధికారులకు, అలాగే ఈ పత్రాన్ని మెరుగుపర్చడంలో ఎంతో కృషి చేసిన ఐఎస్బీ డీన్ మదన్ pillutla బృందానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అన్నారు.

మీ అందరికీ ధన్యవాదాలు. ఈ విజన్ డాక్యుమెంట్ మనందరిది అన్నారు.

మరో ఒక ముఖ్యమైన విషయాన్ని గుర్తుచేసుకోవాలనుకుంటున్నాను,

ప్రపంచ సదస్సుల్లో నాయకులతో పాటు ఒక "షెర్పా" ఉంటాడు ప్రతీకాత్మకంగా, కఠినతలను దాటడానికి మార్గం చూపే ప్రేరణ. ఈ సదస్సుకూ అటువంటి ఒక షెర్పా ఉంటే, అది తెలంగాణకు హక్కైన గుర్తింపునిచ్చిన చారిత్రాత్మక నిర్ణయం నుంచి పుట్టిన ధృఢసంకల్పం ఇది అన్నారు.

ఈ రోజు శ్రీమతి సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా, ఇది రాజకీయ వేదిక కాదని తెలిసినా, ఆ నిర్ణయం వెనుక ఉన్న నిశ్శబ్దమైన ధైర్యాన్ని స్మరించుకోవడానికి మీ అనుమతిని కోరుతున్నాను అన్నారు. ఆ నిర్ణయం మన గతాన్ని మాత్రమే కాదు, మన భవిష్యత్ ఆశయాలనూ నిర్దేశిస్తూ ఉంది అని డిప్యూటీ సీఎం వివరించారు.

ఇక సమ్మిట్ విషయానికొస్తాను.

"సమ్మిట్" అనే పదం గురించి ఆలోచిస్తున్నాను.

నిజానికి, సమ్మిట్ లు రెండు రకాలున్నాయి.

మొదటిది ౹ పేరులో ఉన్నట్లే. అందరి ప్రసంగాలు, సూచనలు తీసుకుని మొత్తం కలిపితే అవుతుంది. ఇది గణితం. "SUM + IT".

అయితే రెండో రకం మనం ఈ రోజు చూశాం. దాన్ని "sum" చేయడం సాధ్యం కాదు.

ఎందుకంటే ఈ సమ్మిట్ ప్రాంగణంలో సృష్టించబడింది మొత్తం భాగాల కంటే ఎక్కువ.

ప్రతి సెషన్ కొత్త ఆలోచనలను జోడించలేదు అవకాశాలను గుణించిందీ.

సమిష్టి శక్తి నిజమైనది, సహజమైనది గణితాన్ని దాటి ఉంది అన్నారు.

ఈ సదస్సు ఆ రెండో రకానికి సంబంధించింది అని వివరించారు.

దాన్ని "sum" చేయడం అసాధ్యం ౹ ఎందుకంటే ప్రభావం అనంతం అన్నారు.

ఎందుకు? ఎందుకంటే తెలంగాణకు ఆశలు ఎప్పటి నుంచో ఉన్నాయి.

లేకపోయింది ఒక్కటే ఆ ఆశయాల స్థాయికి సరిపోయే, సుదీర్ఘమైన, సమగ్ర, భవిష్యత్‌దృష్టి కలిగిన రూపకల్పన.

ఈసారి, మనం పత్రాన్ని మాత్రమే కాదు వేదికను కూడా నిర్మించాం అని డిప్యూటీ సీఎం అన్నారు.

క్యాపిటల్ మార్గదర్శకాలు నుంచి వ్యవసాయ విలువ శృంఖలాలు, ఫ్రంటియర్ టెక్నాలజీ నుంచి అటవీ ఆర్థిక వ్యవస్థల వరకు ప్రజలు కేవలం మాట్లాడకుండా, కట్టుబడి పనిచేయడానికి సిద్ధమయ్యారనే భావన వచ్చింది అన్నారు.

తాను అధ్యక్షత వహించిన రెండు సెషన్ల గురించి చిన్నగా చెప్పాలనుకుంటున్నాను ఉత్పాదకత, విద్యుత్ అని తెలిపారు.

విద్యుత్ సెషన్‌లో వినియోగదారుడిగా కాకుండా, ఉత్పత్తిదారుడిగా మారాలనుకునే తెలంగాణను చూశాను గ్రీన్ హైడ్రజన్, డిస్ట్రిబ్యూటెడ్ రిన్యూవబుల్స్, స్మార్ట్ గ్రిడ్స్ దారిని చూపించాయి అన్నారు.

ఉత్పాదకత సెషన్‌లో భారత్ తదుపరి దూకుడు కేవలం కష్టపడి కాదు, తెలివిగా సిస్టమ్‌లు నిర్మించడం ద్వారా వస్తుందని ఏకాభిప్రాయం ఏర్పడింది, డిజిటల్ పబ్లిక్ ఇన్ఫ్రాస్ట్రక్చర్, శక్తివంతమైన కార్మికులు, అవుట్‌పుట్ ఆధారిత ఆవిష్కరణలతో

ఇవి ఏవీ ఊహాజనిత విషయాలు కావు. ఇవే తెలంగాణ అసలు బలం అన్నారు.

అందుకే మళ్లీ చెబుతున్నాను, ఇది స్థిర పత్రం కాదు. ఇది అభివృద్ధి చెందుతుంది. కొత్త డేటా, కొత్త భాగస్వామ్యాలు, కొత్త జ్ఞానం ఇవన్నీ వస్తే మారుతుంది.

ఫీడ్‌బ్యాక్‌ను మనం భయపడము స్వాగతిస్తాము అన్నారు.

ఈ సదస్సుకు హాజరైన ప్రతి తెలంగాణ యువకుడూ భవిష్యత్తుకు మార్గం వేయగలిగిన విలువైనదేదో నిర్మించాలి, రాబోయే తరాలు మీ మార్గంలో అక్షరాలా నడవాలి అని ఆకాంక్షించారు.

గౌరవ అతిథులారా మీ ఐక్యతకు, మద్దతుకు ధన్యవాదాలు.

ప్రభుత్వ సహచరులారా సమన్వయం ఎలా ఉండాలో మీరు చూపించారు.

ఈ సదస్సును నిర్వహించిన మా బృందం, పాల్గొన్న ప్రతిఒక్కరికి ౹ మనం నిర్వహించిన ఈ సమ్మిట్‌ను

మనమే "sum" చేయలేమని నిరూపించినందుకు ధన్యవాదాలు అన్నారు.

# అందుబాటులో గృహ నిర్మాణ విధానం - 2047

## మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

హైదరాబాద్ :- రాష్ట్రంలోని ప్రతి కుటుంబం ఉన్న తమైన ప్రమాణాలతో నివసించేందుకు అనువైన సొంత ఇంటి వసతిని కల్పించాలన్నది ప్రభుత్వ సంకల్పమని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ , సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.

ముఖ్యంగా అన్ని వర్గాల ప్రజలకు అనువుగా ఉండే ధరల్లో ఉండేట్లుగా ఒక సమగ్ర విధాన రూపకల్పనకు తెలంగాణా రైజింగ్ 2047 గ్లోబల్ సమ్మిట్ చక్కటి వేదిక అని ఆయన పేర్కొన్నారు.

భారత్ ఫ్యూచర్ సిటీలో జరుగుతున్న గ్లోబల్ సమ్మిట్ లో భాగంగా మంగళవారం నాడు 'అఫర్డ్ బుల్ హౌసింగ్ పాలసీ ఫర్ అర్బన్ ఫ్యూచర్ తెలంగాణా మోడల్ 2047' అనే అంశంపై జరిగిన సదస్సులో మంత్రి కీలక ఉపన్యాసం చేశారు.

పెరుగుతున్న పట్టణీకరణతో పాటు, విస్తృతమవుతున్న గృహ అవసరాలను దృష్టిలో ఉంచుకుని దేశానికి ఆదర్శంగా ఉండేలా ఆర్థికంగా సాధ్యమైన, పర్యావరణ పరిరక్షణకు అనుగుణమైన, సాంకేతికత ఆధారిత అంశాలు ఉండేలా సమగ్రమైన పాలసీని రూపొందిస్తున్నామని వివరించారు.

తెలంగాణా సమగ్ర అభివృద్ధి కి గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరించనున్న విధానాలు జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రోల్ మోడల్ గా నిలుస్తాయని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

రాష్ట్రం లో ఇప్పటివరకు అమలైన గృహ కార్యక్రమాల ద్వారా సాధించిన పురోగతిని వివరిస్తూ గతంలో ఇందిరమ్మ పథకం ద్వారా సుమారు 42 లక్షల ఇండ్లను నిర్మించగా, ఇప్పుడు ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమంలో సుమారు 3.5 లక్షల ఇళ్ల నిర్మాణాలు వివిధ నిర్మాణ దశల్లో ఉన్నాయని మంత్రి గారు తెలిపారు.

అంతే కాకుండా మధ్య తరగతి కుటుంబాల కోసం హౌసింగ్ బోర్డ్, రాజీవ్ స్వగృహ కార్పొరేషన్ తదితర సంస్థల ద్వారా సుమారు ఒక లక్ష ఇళ్లు నిర్మించినట్లు వివరించారు.

అయినా కూడా రాష్ట్రంలో గృహాల డిమాండ్ మరియు సరఫరా మధ్య భారీ అంతరం ఉందని, ఈ అంతరాన్ని పూడ్చడానికి, వ్యక్తిగత పథకాలకు పరిమితం కాకుండా,

ప్రభుత్వ లక్ష్యానికి మూలస్తంభం లాంటి తెలంగాణ- 2047ను ఆదాయంతో సంబంధం లేకుండా ఒక సమగ్ర గృహ నిర్మాణ విధానాన్నిరూపొందిస్తున్నామని ప్రకటించారు.

పట్టణ ప్రాంతాల అవసరాలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి, సమతుల్యతతో కూడిన "గృహ నిర్మాణ తెలంగాణ నమూనా 2047" వైపు చారిత్రక అడుగు వేస్తున్నాం. ఈ నమూనా తప్పనిసరిగా ఆర్థికంగా లాభదాయకంగా, సామాజికంగా సమ్మిళితంగా, పర్యావరణపరంగా బాధ్యతాయుతంగా, సాంకేతికత ఆధారితంగా ఉండాలని తమ ప్రభుత్వం సంకల్పించిందన్నారు.

ప్రభుత్వ ప్రవేట్ భాగ్యస్వామ్యంతో ఔటర్ రింగ్ రోడ్, రీజినల్ రింగ్ రోడ్డు మధ్యలో పేద మధ్యతరగతి ప్రజల కోసం కూకట్ పల్లి హౌసింగ్ బోర్డ్ తరహాలో ఇళ్ల ను నిర్మించాలన్న ఆలోచన చేస్తున్నాము.

తెలంగాణను మూడు ప్రధాన ప్రాంతాలుగా విభజించి వ్యూహాలను రూపొందించామని తెలిపారు.

తెలంగాణ కోర్ అర్బన్ ప్రాంతం (TCUR)మురికివాడల యథాస్థితి పునరాభివృద్ధిబీ

ఐటీ కారిడార్లలో అందుబాటు అద్దె గృహ నిర్మాణంబీ

రవాణా కారిడార్ల వెంబడి గృహాల ఏర్పాటు.

పరి-అర్బన్ ప్రాంతం (PUR)ప్లాన్డ్ టౌన్‌షిప్‌లుబీ

భారత్ సిటీ వంటి గ్రీన్‌ఫీల్డ్ శాటిలైట్ టౌన్‌లుబీ

పారిశ్రామిక ప్రాంతాలలో కార్మికుల గృహ వసతి.

రాష్ట్రంలోని మిగిలిన ప్రాంతాలు (RoS)చిన్న/ మధ్య తరహా టౌన్‌షిప్‌లుబీ

పారిశ్రామిక పార్కులు,

లాజిస్టిక్స్ హబ్‌లతో అనుసంధానించబడిన అద్దె/కార్మికుల గృహనిర్మాణంప్రధాన వ్యూహాలుగా తయారుచేశాం.

అన్ని వర్గాల ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సమగ్రమైనఅఫర్డ్‌బుల్ హౌజింగ్ పాలసీ ఆవశ్యకత చాలాఉన్నదన్నవిషయాన్నిప్రభుత్వం గుర్తించిందని మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.

కొత్తగా రూపొందించనున్న అఫర్డబుల్ హౌసింగ్ పాలసీలో ఇటీవల ప్రకటంచిన క్యూర్, ప్యూర్, రేర్ జోన్లకు అనుగుణంగా అనుసరించాల్సిన విధానాలను నిర్దేశించనున్నామని వెల్లడించారు.

ఈ సెమినార్ లో ప్రపంచ బ్యాంకు ప్రతినిధి శ్రీ అభిజిత్ శంకర్ రే, రాంకీ సి ఎం డి శ్రీ నంద కిషోర్, హడ్ కో ఎం డి శ్రీ వి. సురేష్ , credai ప్రెసిడెంట్ శ్రీ జి. రామ్ రెడ్డి, ASBL సీఈఓ అజితే ష్, CBRE ప్రతినిధి శ్రీ ప్రీతం మెహెరా తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సినీ ప్రముఖుల సమావేశం







హాజరైన ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, అల్లు అరవింద్, సురేష్ బాబు, దిల్ రాజు, నటులు జెనీలియా, అక్కినేని అమల, పలువురు టాలీవుడ్, బాలీవుడ్ ప్రముఖులు.

రాష్ట్రంలో సినీ ఇండస్ట్రీ అభివృద్ధికి కావాల్సిన అన్నిరకాల సౌకర్యాలను కల్పించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేసిన సీఎం

ఫ్యూచర్ సిటీలో స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేశామని వివరించిన ముఖ్యమంత్రి

24 క్రాఫ్ట్స్ లో సినిమా ఇండస్ట్రీ అవసరాలకు అనుగుణంగా స్థానికులను ట్రైన్ చేసే అంశాన్ని పరిశీలించాలని సూచించిన సీఎం

ఫ్యూచర్ సిటీలో స్టూడియోలను ఏర్పాటు చేసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం తరపున అన్ని రకాల సహాయ సహకారాలు ఉంటాయని తెలిపిన సీఎం

స్క్రిప్ట్ తో వస్తే సినిమా పూర్తి చేసుకుని వెళ్ళేలా రాష్ట్ర ప్రభుత్వం సినీ ఇండస్ట్రీని ప్రోత్సహించేందుకు సిద్ధంగా ఉందని స్పష్టం చేసిన సీఎం

# ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు







న్యూఢిల్లీలో ఘనంగా ఏఐసీసీ అగ్రనేత శ్రీమతి సోనియాగాంధీ జన్మదిన వేడుకలు ఈ కార్యక్రమంలో ఏఐసీసీ అధ్యక్షులు మల్లిఖార్జున్ కార్గే ,రాహుల్‌గాంధీ ,ప్రియాంక గాంధీ ,అఖిలేష్ యాదవ్ ,ఎంపీలు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గోన్నారు.ఏఐసీసీ అగ్రనేత శ్రీమతి సోనియాగాంధీ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ అనిల్ కూమార్ యాదవ్ ,మధుయాష్కీ గౌడ్





## 90 శాతం సర్పంచ్లు కాంగ్రెస్ పార్టీకి చెందిన వ్యక్తులు ఎన్నికయ్యారు

## టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్



90 శాతం సర్పంచ్లు కాంగ్రెస్ పార్టీకి చెందిన వ్యక్తులు ఎన్నికయ్యారు

నా స్వగ్రామం రహత్ నగర్ లో ఎస్టీ అభ్యర్థి విద్యావంతుడు తిరుపతి ఏకగ్రీవంగా కావడం ఎన్నుకోవడం శుభ పరిణామం

సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజా సంక్షేమం పట్ల సంతృప్తితో కాంగ్ పార్టీకి

జూబ్లీ హిల్స్ ఉప ఎన్నిక గెలుపు కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజల నమ్మకానికి నిదర్శనం

సన్న బియ్యం మొదలు ఇందిరమ్మ ఇళ్లు వరకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాం

గ్లోబల్ సమ్మిట్ తో ఊహించని విధముగా పెట్టుబడులు

ఫోర్త్ సిటీ చారిత్రాత్మక నిర్ణయం కాబోతోంది

ప్రపంచం ఆశ్చర్య పోయేలా ఫోర్త్ సిటీ

గ్లోబల్ సమ్మిట్ లో ప్రఖ్యాతి చెందిన కంపెనీలు పాల్గొన్నాయి

పెట్టుబడులు రావడం శుభ పరిణామం

సీఎం రేవంత్ రెడ్డి,మంత్రులందరికీ అభినందనలు

పదేళ్ల విధ్వంసం నుంచి వికాసం వైపు రాష్ట్రం పయనిస్తోంది

సకల సదుపాయాలతో ఫోర్త్ సిటీ

విద్యావంతులు యువకులు సర్పంచ్లుగా ఎన్నిక కావడం మంచి పరిణామం

మెజార్టీ సర్పంచ్లు ఏకగ్రీవం అవుతున్నాయి

పదేళ్ల లో ఒక్క తెలంగాణ విగ్రహం పెట్టారా?

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే సెక్రటేరియట్ లో తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు

బిఆర్ ఎస్ పార్టీ ఖేల్ ఖతం దుకాణం బంద్

గ్లోబల్ సమ్మిట్ సూపర్ సక్సెస్

గ్లోబల్ సమ్మిట్ తో ఊహించని విధంగా పెట్టుబడులు

బిఆర్ ఎస్ హయంలో రాష్ట్రం ఆర్థికంగా విధ్వంసం అయ్యింది

బిఆర్ఎస్ హయంలో నీళ్ల ,నిధుల పేరిట దోపిడి

తెలంగాణ ప్రదాత సోనియా గాంధీ

తెలంగాణ తల్లి సోనియా గాంధీ

బిఆర్ఎస్ నేతల మాటలను ప్రజలు నమ్మే స్థితిలో లేరు

వాస్తవ పరిస్థితి తెలిసే కేసిఆర్ బయటకు రావడం లేదు




**గోషామహల్ ప్రజాబలం ప్రతినిధి:** గోషామహల్‌లో ఏఐసీసీ అగ్రనేత సోనియాగాంధీ జన్మదినోత్సవ వేడుకలు.





హైదరాబాద్ ఘనంగా కాంగ్రెస్ పార్టీ అగ్రనేత సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా మినిస్టర్ క్వాటర్స్ లో కేక్ కట్ చేసిన సంబరాలు జరుపుకున్న మంత్రులు పొన్నం ప్రభాకర్ ,వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యే వినోద్ కుమార్ ,ఇతర ముఖ్య నేతలు..

ఈ సందర్భంగా మినిస్టర్స్ క్వాటర్స్ లో పని చేస్తున్న వర్కర్స్ కి చీరలు, బెడీషీట్స్ పంపిణి చేసిన మంత్రులు..

## గాంధీ భవన్ లో ఘనంగా ఏఐసీసీ అగ్రనేత సోనియాగాంధీ జన్మదినోత్సవ వేడుకలు.

### మాజీ ఎంపీ వి. హనుమంతరావు ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేసిన టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్...










ఫిషరీస్ చైర్మన్ మెట్టు సాయి ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు పుస్తకాలు, పెన్నుల పంపిణీ, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గజ్జెల కాంతం ఆధ్వర్యంలో, మహిళ కాంగ్రెస్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్

టీపీసీసీ చీఫ్ పాయింట్స్

శ్రీమతి సోనియా గాంధీ తలుచుకోకుంటే తెలంగాణ లేదు

తెలంగాణ తల్లి సోనియా గాంధీ, సోనియా గాంధీ కృషి, పట్టు దలతోనే తెలంగాణ ఆవిర్భావం

తెలంగాణ ప్రదాత సోనియా గాంధీ

మెజర్టీ పార్లమెంట్ సభ్యులను యూపీఏ చైర్ పర్సన్ గా ఒప్పించి రాష్ట్రం సాకారం చేశారు

తెలంగాణ యువత ఆత్మ బలిదానాలతో చలించి సమస్యలను అర్థం చేసుకొని రాష్ట్రం ఇచ్చారు

సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో రెండేళ్లు పూర్తి

గ్లోబల్ సమ్మిట్ తో రాష్ట్రానికి పెట్టబడులు వచ్చే అవకాశం

విశ్వనగరాల్లో హైదరాబాద్ ఒకటి ఉండాలన్నది సోనియా గాంధీ ఆకాంక్ష

మూసి ప్రక్షాళన కోసం ప్రభుత్వం చర్యలు

గాంధీ కుటుంబానికి వీర విధేయుడు హనుమంత్ రావు

# తెలంగాణ రైజింగ్ 2047

## కోర్... ప్యూర్... రేర్
## 3 ట్రిలియన్ వృద్ధి లక్ష్యం.. మూడంచెల తంత్రం












"తెలంగాణ రైజింగ్ 2047" దార్శనిక పత్రం, రాబోయే రెండు దశాబ్దాల్లో రాష్ట్రాన్ని సమగ్రంగా, సమ్మిళితంగా సుస్థిరంగా అభివృద్ధి చేసే దిశగా భవిష్యత్తు కు బాటలు వేసే దార్శనిక పత్రం తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్.

రాబోయే రోజుల్లో ప్రపంచంతో పోటీ పడేలా తెలంగాణను ఆవిష్కరించే బృహత్తరమైన ప్రయత్నంలో భాగమే తెలంగాణ రైజింగ్? 2047 డాక్యుమెంట్?

ఇది రాష్ట్ర భవిష్యత్తును నిర్దేశించే రోడ్? మ్యాప్?. తెలంగాణ రాష్ట్ర ఉజ్జ్వల భవిత కోసం..ప్రజల భవిష్యత్తు కోసం.. భావి తరాల కోసం.. ముందుచూపుతో "తెలంగాణ రైజింగ్ 2047" డాక్యుమెంట్ రూపుదిద్దుకుంది.

ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో రాష్ట్ర ప్రభుత్వం ఈ డాక్యుమెంట్? తయారు చేసింది.

నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల అభిప్రాయాలు.. ఆకాంక్షలకు ఇందులో చోటు కల్పించింది.

అన్ని శాఖల మంత్రులు, అన్ని విభాగాల అధికారులు, మేధావులు, అన్ని రంగాల నిపుణులు, పారిశ్రామికవేత్తలు, సామాజిక, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధుల సలహాలకు ప్రాధాన్యమిచ్చింది.

ఈ డాక్యుమెంట్? తయారీలో NITI Aayog కీలక భూమిక నిర్వహించింది. ISB (ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్) ప్రొఫెసర్లు డాక్యుమెంట్ తయారీలో పాలుపంచుకున్నారు.

వరుస సంప్రదింపులు, రోజుల తరబడి చర్చలు, ప్రపంచవ్యాప్తంగా పేరొందిన ప్రముఖుల సలహాలు, సూచనలు, వివిధ దేశాలు అనుసరిస్తున్న ఆదర్శవంతమైన విధానాలన్నింటినీ ప్రభుత్వం అధ్యయనం చేసింది.

వీటన్నింటినీ విశ్లేషించుకొని.. వడపోసి.. తెలంగాణ భవిష్యత్తు ఎలా ఉండాలో ఈ దార్శనిక పత్రంలో పొందుపరిచింది.

ఇందులో ఉన్న ప్రతి అధ్యాయం తెలంగాణ పురోగాభివృద్ధికి దోహదపడుతుంది.

2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా వృద్ధి చేయడం తెలంగాణ రైజింగ్ డాక్యుమెంట్ విజన్ ప్రధాన లక్ష్యం

దీంతో తెలంగాణ అభివృద్ధి లో ప్రపంచ దేశాల కు ధీటుగా నిలబడి.. దేశంలోనే అత్యంత అభివృద్ధి చెందిన రాష్ట్రాల్లో ఒకటిగా నిలుస్తుంది.

రాష్టం నలుమూలల అన్ని జిల్లాల నుంచి దాదాపు 4 లక్షల మంది ఆకాంక్షలు.. అభిప్రాయాలతో ఈ డాక్యుమెంట్ రూపొందించారు. 65 శాతం యువత ఈ ఉజ్వల తెలంగాణ భవిష్యత్ రూపకల్పన లో పాలుపంచుకున్నారు.

ఈ ఆర్థిక వృద్ధికి మూడు మూల స్తంభాలు
ఆర్థిక వృద్ధి,
సమ్మిళిత అభివృద్ధి,
సుస్థిర అభివృద్ధి.

అదునాతన సాంకేతికత, కొత్త ఆవిష్కరణలు, సమర్థవంతమైన ఆర్థిక వనరులతో పాటు సుపరిపాలన ఈ ఆర్థిక వృద్ధికి ఉత్ప్రేరకంగా పని చేస్తాయి.

రాష్ట్రం లో అన్ని ప్రాంతాల అభివృద్ధికి CURE-PURE-RARE అనే మూడు-జోన్ల అభివృద్ధి నమూనాను ఈ డాక్యుమెంట్ కీలకంగా ప్రస్తావించింది.

హైదరాబాద్ సిటీ తో పాటు పరిసర ప్రాంతాలు, గ్రామీణ ప్రాంతాల మధ్య సమతుల్య, పరస్పర ఆధారిత వృద్ధిని సాధించే సంకల్పం.

2034 నాటికి 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థను సాధించాలనే మైలు రాయి ని నిర్దేశించింది. 2047 నాటికి జాతీయ %+ణూ%లో తెలంగాణ వాటా పదో వంతు కు చేరాలని లక్ష్యం గా ఎంచుకుంది.

పెట్టుబడులకు గమ్యస్థానంగా, ఆవిష్కరణలకు కేంద్రంగా తెలంగాణను ప్రపంచ స్థాయి మౌలిక వసతులున్న అత్యాధునిక రాష్ట్రంగా తీర్చిదిద్దటం.

అన్ని వర్గాలకు సమాన గౌరవం, సమాన అవకాశాలు కల్పించే ఆదర్శవంతమైన రాష్ట్రంగా నిలబెట్టడం .

లక్ష్య సాధనకు మూడు సూత్రాలు:

1. ఆర్థిక వృద్ధి (Economic Growth): ఆవిష్కరణలు మరియు ఉత్పాదకత ఆధారిత వృద్ధి ద్వారా 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థను సాధించడం.

2. సమ్మిళిత అభివృద్ధి (Inclusive Development): యువత, మహిళలు, రైతులు మరియు అణగారిన వర్గాలతో సహా సమాజంలోని అన్ని వర్గాలకు వృద్ధి ఫలాలు అందేలా చూడటం.

3. సుస్థిర అభివృద్ధి (Sustainable Development): అన్ని రంగాలలో ... పొందుపరచడం మరియు 2047 నాటికి నెట్-జీరో ఉద్గారాల లక్ష్యాన్ని సాధించడం.

మూడు ఉత్ప్రేరకాలు:

1. సాంకేతికత & ఆవిష్కరణ (Technology & Innovation): పాలన, పరిశ్రమలు మరియు సేవలలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం.

2. సమర్థవంతమైన ఆర్థిక వనరులు (Efficient Financing): పెట్టుబడులను ఆకర్షించడానికి మరియు ప్రాజెక్టులకు నిధులు సమకూర్చడానికి వినూత్న ఆర్థిక నమూనాలను రూపొందించడం.

3. సుపరిపాలన (Good Governance): పారదర్శక, జవాబుదారీ మరియు పౌర-కేంద్రీకృత పాలనను అందించడం.

మూడంచెల వ్యూహం:
CURE-PURE-RARE

%తెలంగాణ భౌగోళిక ప్రాంతాన్ని మూడు విభిన్న, రంగాల వారీగా.. మూడు జోన్‌లుగా విభజన.

అభివృద్ధి ప్రామాణికంగా రాష్ట్రాన్ని మూడు జోన్లు గా విభజించిన ఏకైక రాష్ట్రంగా తెలంగాణ అవతరించింది.

ఈ విధానం సమతుల్య ప్రాంతీయ అభివృద్ధికి పునాదులు వేస్తుంది.

CURE (కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ): 160 కిలోమీటర్ల ఔటర్ రింగ్ రోడ్ (ORR) లోపల ఉన్న హైదరాబాద్ సిటీ ప్రాంతం. సేవల విస్తరణకు ప్రాధాన్యం. నెట్-జీరో సిటీగా అభివృద్ధి చెందుతుంది. ఇది ప్రపంచ స్థాయి నాలెడ్జ్ మరియు ఆవిష్కరణల కేంద్రంగా ఉంటుంది.

PURE (పెరి-అర్బన్ రీజియన్ ఎకానమీ): ఔటర్ రింగ్ రోడ్ (ORR) మరియు 360 కిలోమీటర్ల ప్రాంతీయ రింగ్ రోడ్ (RRR) మధ్య ఉన్న జోన్. తయారీ రంగానికి కేంద్రంగా ఉంటుంది. ఇక్కడ పారిశ్రామిక క్లస్టర్లు, లాజిస్టిక్స్ హబ్‌లు ఏర్పాటు.

RARE (రూరల్ అగ్రికల్చర్ రీజియన్ ఎకానమీ): ప్రాంతీయ రింగ్ రోడ్ (RRR) దాటి, రాష్ట్ర సరిహద్దుల వరకు విస్తరించి ఉన్న ప్రాంతం. వ్యవసాయం, హరిత ఆర్థిక వ్యవస్థ. వ్యవసాయ ఆధారిత పరిశ్రమలపై ప్రత్యేక దృష్టి .

పది కీలక వ్యూహాలు

ఈ దార్శనికతను సాధించడానికి 10 కీలక వ్యూహాలను డాక్యుమెంట్ ప్రస్తావించింది.

1. 3-జోన్ల రాష్ట్రం: సమతుల్య అభివృద్ధికి CURE-PURE-RARE నమూనా.

2. విచక్షణ నుండి విధానానికి: పెట్టుబడుల ఆకర్షణ, పాలనలో పారదర్శకత. విధానపరమైన నిర్ణయాలను ప్రోత్సహించడం.

3. గేమ్-ఛేంజర్ ప్రాజెక్టులు: భారత్ ఫ్యూచర్ సిటీ, మూసీ పునరుజ్జీవనం, డ్రై పోర్ట్, బందర్ పోర్ట్ వరకు గ్రీన్ ఫీల్డ్ హైవే, రీజినల్ రింగ్ రోడ్. రింగ్ రైలు, బుల్లెట్ రైలు కారిడార్ల వంటి ప్రాజెక్టులు.

4. సమర్థ పాలన: డిజిటల్ గవర్నమెంట్, %ు%-ఫైబర్, SPEED వంటి కార్యక్రమాలతో పాలనా సామర్థ్యాన్ని పెంచడం.

5. నాలెడ్జ్ హబ్: ప్రపంచ స్థాయి విద్య, పరిశోధన సంస్థలను ఆకర్షించడం .

6. సుస్థిర సంక్షేమం: మహిళలు, రైతులు, యువతపై ప్రత్యేక దృష్టి. ఆరోగ్యం, విద్య, జీవనోపాధి అందరికీ సమాన అవకాశాలు.

7. అభివృద్ధి నిధులు: మౌలిక సదుపాయాల ప్రాజెక్టులలో ప్రపంచ పెట్టుబడులను ఆకర్షించి ప్రత్యేక నిధి ఏర్పాటు చేయడం.

8. పర్యావరణం మరియు సుస్థిరత: వాతావరణ మార్పులతో వాటిల్లే నష్టాలను తగ్గించడం. పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వడం.

9. సంస్కృతి: రాష్ట్ర గొప్ప సాంస్కృతిక వారసత్వాన్ని, కళలు, పర్యాటకాన్ని పరిరక్షించడం.. ప్రోత్సహించడం.

10. ప్రజల యొక్క ప్రజల కోసం, ప్రజల చేత: పాలనలో పౌరుల భాగస్వామ్యాన్ని నిర్ధారించడం. వారి ఆకాంక్షలను ప్రతిబింబించే విధానాలు రూపొందించడం.

తెలంగాణ గ్లోబల్ సమ్మిట్-2025 లో భాగంగా కరీంనగర్ సిల్వర్ పిలిగ్రీ కళాకారులు రూపొందించిన వెండి ఫిలిగ్రీ కళాఖండాలను అతిథులకు అందజేస్తున్న ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి.

## డిసెంబర్ 9న'విజయ్ దివాస్' ను, పురస్కరించుకొని, ఉస్మానియాలో పేద రోగులకు పండ్లు పంపిణీ చేసిన గడ్డం శ్రీనివాస్ యాదవ్








తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియలో చారిత్రాత్మకమైన డిసెంబర్ 9వ తేదీని పురస్కరించుకుని 'విజయ్ దివాస్' వేడుకలను , మంగళవారం, గోషామహల్ నియోజకవర్గంలోని ఆరు డివిజన్లో ఘనంగా , నిర్వహించడంతోపాటు ఉస్మానియా ఆస్పత్రిలోని ఇన్ పేషంట్, వార్డులో చికిత్సలు పొందుతున్న పేద రోగులకు పండ్లను పంపిణీ చేయడం జరిగిందని, టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గడ్డం , జి శ్రీనివాస్ యాదవ్, పేర్కొన్నారు, ఈ మేరకు, మంగళవారం, ఉస్మానియా ఆస్పత్రిలోని, కూలీ కుదుబ్షా భవనంలో, ఇన్ పేషంట్, వార్డులో చికిత్సలు పొందుతున్న రోగులకు, గడ్డం శ్రీనివాస్ యాదవ్ కార్యకర్తలు కలిసి, పండ్లు పంపిణీ చేశారు, ఈ సందర్భంగా గడ్డం శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ,,,,, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు, గోషామహల్ నియోజకవర్గంలోని అన్ని డివిజన్ల అధ్యక్షులు , ఉద్యమకారులు, సీనియర్ నాయకులను కలుపుకొని, కార్యక్రమాలు విజయవంతం చేశామని ఆయన తెలిపారూ,: తెలంగాణ తల్లి , కెసిఆర్ చిత్రపటానికి,వ పాలాభిషేకం , చేయడంతో పాటు, డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు, అర్పించామని ఆయన తెలిపారు, ఈ కార్యక్రమంలో, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, శ్రీనివాస్ యాదవ్, బద్రీనాథ్, కే కిషోర్, గణేష్, రమేష్ గౌడ్, నాగరాజు గుప్తా, జగదీష్ గుప్తా, సరస్వతి, స్వరూప, శ్రీనివాస చారి, తదితరులు పాల్గొన్నారు,

# తెలంగాణలో రెండు కొత్త ఎయిర్ పోర్టులు

హైదరాబాద్, డిసెంబర్ 8, తెలంగాణలో కొత్త విమానాశ్రయాల ఏర్పాటుపై కేంద్రం కీలక ప్రకటన చేసింది. కొత్తగూడెం, మహబూబ్‌నగర్‌లలో విమానాశ్రయాలు సాధ్యం కాదని, నిజామాబాద్‌లోని జక్రాన్‌పల్లిలో మాత్రం అవకాశం ఉందని తెలిపింది. కొత్తగూడెం విషయంలో సాంకేతిక, భూ సంబంధిత సమస్యలు అడ్డంకిగా మారాయని చెప్పారు. వరంగల్ విమానాశ్రయ అభివృద్ధి రాష్ట్ర ప్రభుత్వం భూమిని అప్పగించడంపైనే ఆధారపడి ఉంటుందని కేంద్రమంత్రి స్పష్టం చేశారు.తెలంగాణలో కొత్తగా విమానాశ్రయాల నిర్మాణాలపై కేంద్ర ప్రభుత్వం కీలక స్పష్టీకరణ ఇచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన స్థలాల్లో కొత్తగూడెం, మహబూబ్‌నగర్‌లలో విమానాశ్రయాల నిర్మాణం సాధ్యం కాదని కేంద్ర పౌర విమానయాన శాఖ సహాయ మంత్రి మురళీధర్ మొహోల్ రాజ్యసభకు తెలిపారు. బీఆర్ఎస్ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ.. రాష్ట్ర ప్రభుత్వం అంతర్గాం (పెద్దపల్లి), కొత్తగూడెం, మహబూబ్‌నగర్, జక్రాన్‌పల్లి (నిజామాబాద్)లలో ప్రీ-ఫీజిబిలిటీ స్టడీ కోసం స్థలాలను ప్రతిపాదించినట్లు వివరించారు. అంతర్గాం స్థలం మినహా మిగిలిన మూడు ప్రతిపాదిత స్థలాలపై అధ్యయనం ఇప్పటికే పూర్తయిందన్నారు. ఈ అధ్యయన ఫలితాల ప్రకారం.. కొత్తగూడెం, మహబూబ్‌నగర్ స్థలాల్లో ఎయిర్‌పోర్టుల నిర్మాణం సాంకేతికంగా సాధ్యం కాదని తేలిందన్నారు. అయితే నిజామాబాద్ జిల్లాలోని జక్రాన్‌పల్లిలో మాత్రం విమానాశ్రయ నిర్మాణానికి సాంకేతిక అవకాశం ఉన్నట్లు కేంద్రమంత్రి స్పష్టం చేశారు.కొత్తగూడెం జిల్లాలో విమానాశ్రయం ఏర్పాటు అంశం కొన్నేళ్లుగా చర్చలో ఉంది. ఈ ఎయిర్‌పోర్టు నిర్మాణం కోసం జిల్లా యంత్రాంగం కొత్తగూడెం మండలం రామవరం, సుజాతనగర్, చుంచుపల్లి గ్రామాలకు సమీపంలో సుమారు 950 నుంచి 954 ఎకరాల స్థలాన్ని గుర్తించింది. ఇందులో దాదాపు 200 ఎకరాల వరకు పట్టా భూమి ఉన్నట్లు తెలుస్తోంది. ఇక్కడ భద్రాచలం వంటి ప్రముఖ పర్యాటక ప్రాంతం ఉండటం వలన, విమానాశ్రయం నిర్మాణానికి స్థలం అనువుగా ఉంటుందని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి వెల్లడించింది.గుర్తించిన స్థలాన్ని పరిశీలించడానికి గతంలో ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా అధికారులు, కేంద్ర బృందాలు తనిఖీలు నిర్వహించాయి. ఈ తనిఖీల్లో సమీపంలో ఉన్న వాగులు, అటవీ ప్రాంతం, అలాగే ఇతర భూ సంబంధిత అంశాలను పరిశీలించారు. అయితే.. ఏఏఐ అధికారులు నిర్వహించిన సమగ్ర సాంకేతిక అధ్యయనంలో, ఈ స్థలంలో ఉన్న సాంకేతిక, భూ సంబంధిత సమస్యల కారణంగా విమానయానానికి ఇది అనువుగా లేదని ప్రతికూల నివేదిక ఇవ్వడం జరిగింది. ఈ ప్రతికూల నివేదిక కారణంగానే ప్రస్తుతం ఈ ప్రతిపాదన సాధ్యం కాదని కేంద్రం తేల్చి చెప్పింది. తాజా సమాచారం ప్రకారం.. కొత్తగూడెం చుట్టుపక్కల ప్రాంతంలో కాకుండా, దుమ్ముగూడెం మండలంలో అనువైన స్థలం ఉందా? అని అధికారులు వెతుకుతున్నట్లు తెలుస్తోంది.వరంగల్‌లోని మామూనూరు ఎయిర్‌పోర్టు పునరుద్ధరణ విషయంలో కేంద్రమంత్రి మురళీధర్ మొహోల్ మరో అంశాన్ని స్పష్టం చేశారు. వరంగల్ ఎయిర్‌పోర్టు ప్రస్తుతం ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఏఏఐ) చేతిలో ఉందన్నారు. దీని అభివృద్ధి అనేది పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వం అప్పగించాల్సిన 253 ఎకరాల భూమిపైనే ఆధారపడి ఉంటుందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం భూమిని పూర్తి స్థాయిలో అప్పగించిన తర్వాతే.. దాని అభివృద్ధి ప్రక్రియను ఏఏఐ చేపట్టడానికి అవకాశం ఉంటుందన్నారు.

# సంక్రాంతి నాటికి మరో నాలుగు మల్టీప్లెక్స్ లు

హైదరాబాద్, డిసెంబర్ 8, హైదరాబాద్‌లో సినిమా కల్చర్ వేగంగా మారుతోంది. ఈ నేపథ్యంలో ప్రేక్షకుల అభిరుచులకు అనుగుణంగా అత్యాధునిక టెక్నాలజీతో థియేటర్లను నిర్మించేందుకు సిద్ధమవుతున్నారు. కొందరు సినిమా సెలెబ్రిటీలు కూడా మల్టీప్లెక్స్‌లను నిర్వహిస్తున్నారు. అందులో భాగంగానే ఈ సంక్రాంతికి ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లోని ఓడియన్ మాల్, కూకట్‌పల్లి లేక్‌షోర్ మాల్, కోకాపేటలోని అల్లు సినిమాస్ వంటి కొత్త మల్టీప్లెక్స్‌లు ప్రారంభం అవుతున్నాయి.సినిమాలంటే తెలుగు ప్రేక్షకులకు ఎంత ఇష్టమో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. సినిమాల్లో అంచెలంచెలుగా ఎదిగి రాజకీయాలను ఏలుతున్న నటులను కూడా చూస్తూనే ఉన్నాం. సినిమా రంగానికి తెలుగు ప్రేక్షకులు అందిస్తున్న ఆదరణ అలాంటిది. ఈ నేపథ్యంలో ప్రపంచస్థాయి సినిమా నిర్మాణానికి హైదరాబాద్ వేదిక అవుతోంది. అందులో భాగంగానే భారీ మొత్తంలో ఖర్చు చేసి సినిమాలను నిర్మిస్తున్నారు. ఇక సిటీలో సినిమా చూసే కల్చర్ కూడా వేగంగా మారుతోంది. మారుతున్న ప్రేక్షకుల అభిరుచికి అనుగుణంగా.. వారికి సరికొత్త వినోదాన్ని, అనుభూతిని అందించడానికి అత్యాధునిక టెక్నాలజీతో థియేటర్లను నిర్మిస్తున్నారు. అలా నిర్మించిన పలు థియేటర్లు ఈ సంక్రాతి నాటికి ప్రారంభం కానున్నాయి. ఆ వివరాలు..

1. ఓడియన్ మాల్ మల్టీప్లెక్స్- ఆర్టీసీ ఎక్స్ రోడ్స్

హైదరాబాద్‌లో సినిమా ప్రియులకు చాలా ఇష్టమైన ప్రదేశం ఆర్టీసీ ఎక్స్ రోడ్స్. హైదరాబాద్‌లో సింగిల్ స్క్రీన్ థియేటర్స్ అంటే ఫస్ట్ గుర్తొచ్చేది ఆర్టీసీ క్రాస్ రోడ్సే. ఇక్కడ సినిమా ఫ్యాన్స్‌తో పండగ వాతావరణం ఉంటుంది. ఏ కొత్త సినిమా విడుదల అయినా ఇక్కడికి అనేక మంది ప్రేక్షకులు తరలివస్తారు. ప్రసిద్ధి చెందిన సంధ్య, సుదర్శన్ థియేటర్లు ఇక్కడే ఉన్నాయి. త్వరలో ఇక్కడి ఓడియన్ మాల్‌లో 8 స్క్రీన్లతో పీవీఆర్ ఐనాక్స్ మల్టీప్లెక్స్ ప్రారంభం అవుతోంది. ప్రైమ్ ప్లేస్‌లో ఉడటంతో ఈ మాల్‌కు పెద్ద సంఖ్యలో సినిమా ప్రియులు వస్తారని, ఈ మాల్ వినోదానికి ప్రధాన కేంద్రంగా మారుతుందని భావిస్తున్నారు.

2. లేక్‌షోర్ మాల్ - కూకట్‌పల్లి

కూకట్‌పల్లి వై జంక్షన్‌లో లేక్‌షోర్ మాల్ ఉంది. ఇందులో పీవీఆర్ ఐనాక్స్ మల్టీప్లెక్స్‌ను ఏర్పాటు చేస్తోంది. ఈ మల్టీప్లెక్స్‌లో 9 స్క్రీన్‌లు ఉంటాయి. హైదరాబాద్ పశ్చిమ ప్రాంతం వాసులకు ఈ మల్టీప్లెక్స్ సరికొత్త అనుభూతి అందించనుంది. ఇందులో తెలుగుతో పాటు జాతీయ అంతర్జాతీయ సినిమాలు కూడా ప్రేక్షకులకు వినోదం పంచనున్నాయి.

3. అల్లు సినిమాస్ - కోకాపేట

నగరంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతాలలో ఒకటైన కోకాపేటలో.. అల్లు సినిమాస్ సంస్థ 4 స్క్రీన్ల మల్టీప్లెక్స్ ఏర్పాటు చేయనుంది. ఇందులో దేశంలోనే అతిపెద్ద డాల్బీ సినిమా స్క్రీన్ ఏర్పాటు కానుండటం విశేషం. కాగా, జేమ్స్ కామెరూన్ దర్శకత్వంలో రూపొందిన.. సినిమా ప్రియులందరూ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రం 'అవతార్: ఫైర్ అండ్ యాష్'తో గ్రాండ్‌గా ఈ మల్టీప్లెక్స్ ఓపెనింగ్ జరగనుందని తెలుస్తోంది.

4. అపర్ణ మాల్ - శంషాబాద్

కాగా, శంషాబాద్‌లోని అపర్ణ మాల్‌లో 7 స్క్రీన్ల మల్టీప్లెక్స్‌ను ప్రారంభించడానికి సన్నాహాలు చేస్తున్నారు. అయితే ఈ మల్టీప్లెక్స్ మార్చి 2026లో ప్రారంభం కానుందని తెలుస్తోంది.

నుంచి వస్తున్న చౌకైన డంపింగ్‌ను నియంత్రించడానికి టారిఫ్‌లు పెంచాలనే ఆలోచనలో ఉన్నట్లు ఆయన తెలిపారు. ఈ నెల 10 నుంచి ఢిల్లీలో ఇరు దేశాల మధ్య కీలక వాణిజ్య ఒప్పంద చర్చలు జరగనున్న తరుణంలో ట్రంప్ ఈ హెచ్చరికలు చేయడం వాణిజ్య సంబంధాలలో తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. మోసం చేస్తున్న దేశాలపై కఠిన చర్యలు తీసుకోవాలని రైతులతో సమావేశంలో ట్రంప్ హామీ ఇచ్చారు. భారత్-అమెరికా మధ్య ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందానికి సంబంధించిన చర్చలు జరగనున్న కొద్ది రోజుల ముందే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన వ్యాఖ్యలు చేశారు. భారత్ నుంచి దిగుమతి అవుతున్న బియ్యంపై అదనపు సుంకాలు విధించాలనే యోచనలో ఉన్నట్లు ట్రంప్ సంకేతాలు ఇచ్చారు. అమెరికా రైతులు చేసిన ఫిర్యాదుల నేపథ్యంలో ట్రంప్ ఈ నిర్ణయం గురించి యోచిస్తున్నట్లు తెలుస్తోంది. పలు దేశాలు చౌక ధరలకే బియ్యాన్ని అమెరికా మార్కెట్‌లోకి 'డంప్' చేస్తున్నాయని రైతులు వాదిస్తున్నారు. ఈ చౌక దిగుమతులు అమెరికా ఉత్పత్తిదారులను, దేశీయ ధరలను దెబ్బతీస్తున్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు.రైతుల కోసం 12 బిలియన్ల డాలర్ల బెయిల్ అవుట్ ప్యాకేజీ ప్రారంభించేందుకు వైట్‌హౌస్‌లో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో ట్రంప్ ఈ అంశాన్ని ప్రస్తావించారు. "వారు (ఇతర దేశాలు) మోసం చేస్తున్నారు. మేము సుంకాల విధింపు మార్గాన్ని అనుసరించవచ్చు" అని ట్రంప్ పునరుద్ఘాటించారు. ఈ సమావేశంలో పాల్గొన్న రైస్‌మిల్ సీఈఓ మెరిల్ కెన్నెడీ మాట్లాడుతూ.. తమ ఉత్పత్తులను అమెరికా మార్కెట్‌లో డంప్ చేస్తున్న దేశాల్లో భారత్, థాయ్‌లాండ్, చైనా ప్రధానంగా ఉన్నాయని ఆరోపించారు. చైనా వస్తువులు ప్యూర్టోరికోలోకి కూడా వెళ్తున్నాయని.. దీనివల్ల దక్షిణాది రైతులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.అధ్యక్షుడు విధించిన సుంకాలు బాగా పని చేస్తున్నాయని.. అయితే వాటిని రెట్టింపు చేయాలని రైతులు డిమాండ్ చేశారు. దీనిపై ట్రంప్ స్పందిస్తూ.. వివిధ దేశాలపై విధించిన సుంకాలను పెంచాలా అని అడిగారు. దీనికి వారు అవునని చెప్పగా.. ట్రంప్ వెంటనే ఓ నిర్ణయానికి వచ్చేశారు. ముఖ్యంగా అమెరికా రైతుల ఉత్పత్తులను దెబ్బతీసేలా ఉన్న దేశాల జాబితాను సమర్పించాలని వాణిజ్య కార్యదర్శి స్కాట్ బెసెంట్‌ను ఆదేశించారు. ఈ జాబితాలో భారత్, థాయ్‌లాండ్, చైనాలు ముందు ఉన్నాయని.. వీటిపై సత్వరం చర్యలు తీసుకుంటామని ట్రంప్ హామీ ఇచ్చారు

# అమలోద్భవిమాత 72వ వార్షికోత్సవ మహోత్సవాలు

అమలాపురం అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం పట్టణం మహిపాలవారి వీధిలో కొలువై ఉన్న కేథలిక్ ఆరాధ్యదైవం అమలోద్భవిమాత పుణ్యక్షేత్రంలో 72వ వార్షికోత్సవ మహోత్సవాలు రెవరెండ్ ఫాదర్ బెల్లంకొండ ఇన్యాస సౌరయ్య ఆధ్వర్యంలో సోమవారం రాత్రి భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.
నవదిన ప్రార్థనలు సమాప్తమయ్యాక, కాథలిక్ సంఘ విశ్వాసులు, జేసుసభ గురువులు, ఉపదేశకులు, సంఘపెద్దలు, సిస్టర్స్, యూత్ వింగ్, మరియదళ సభ్యులు కలిసి పట్టణంలో పవిత్ర జపమాల ఉచ్చరిస్తూ భారీ ఊరేగింపు నిర్వహించారు.
ఫాదర్ బెల్లంకొండ సౌరి మాట్లాడుతూ అమలోద్భవిమాత మహోత్సవాలను ఈసారి ఎంతో భక్తి ప్రపత్తులతో నిర్వహించాం. 25 మంది విచారణ గురువులను ఆహ్వానించి, అమలాపురంలో కాథలిక్ మత విశ్వాసం విశిష్టత పెంచేలా కార్యక్రమాలు జరిగాయని తెలిపారు. పుణ్యక్షేత్ర అభివృద్ధి, రానున్న క్రిస్మస్ ? బాల యేసు జన్మదిన వేడుకలను కూడా ఇదే భక్తిశ్రద్ధతో నిర్వహించనున్నట్లు ఆయన వెల్లడించారు.

## సబ్బండ వర్గాల ఆకాంక్షలకు స్ఫూర్తిగా రూపు దిద్దుకున్న తెలంగాణ తల్లి - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



పెద్దపల్లి సబ్బండ వర్గాల ఆకాంక్షలకు స్ఫూర్తిగా తెలంగాణ తల్లి విగ్రహం కలెక్టరేట్ వద్ద రూపుదిద్దుకుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, అదనపు కలెక్టర్ డి. వేణుతో కలిసి మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ ఆవరణలో ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ 60 ఏళ్ల ప్రజల సుదీర్ఘ పోరాటాల ఫలితంగా డిసెంబర్ 9న అప్పటి కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు పై మొదటిసారి సానుకూల ప్రకటన చేసిందని, ఆ రోజు ప్రజల పోరాట ఫలితాలను స్మరించుకుంటూ నేడు కలెక్టరేట్ ఆవరణలో తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఉద్యమకారులను, తెలంగాణ నిపుణులతో చర్చించి ప్రభుత్వం తెలంగాణ తల్లి విగ్రహానికి అధికారిక గుర్తింపు తెచ్చిందని, రాష్ట్ర సచివాలయం తో పాటు ప్రతి జిల్లా కలెక్టరేట్ ఆవరణలో తెలంగాణ తల్లి విగ్రహాలు ఏర్పాటు చేస్తుందని కలెక్టర్ తెలిపారు. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం సంప్రదాయాల సంస్కృతి, పోరాట స్ఫూర్తికి ప్రత్యేకంగా నిలిచేలా తెలంగా ణ తల్లి విగ్రహాన్ని తయారు చేశామని అన్నారు. తెలంగాణ తల్లి చేతిలో ఒకవైపు కొడవలి మరోవైపు పోత్తం, జవళి సంపద సిరి సంపత్తి సూచకంగా ఉంటుందని అన్నారు. తెలంగాణ తల్లి విగ్రహం పాదాల వద్ద తెలంగాణ భూభాగాన్ని సూచించే చిహ్నాలు పల్లె బతుకులు సంప్రదాయాలు జానపద సంస్కృతి ప్రతికాత్మక రూపాలు కనిపిస్తాయని తెలిపారు. తెలంగాణ తల్లి ఆకృతి, వేషధారణ, ఆభరణాలు అన్ని తెలంగాణ పల్లె మహిళల సంప్రదాయ వైభవాన్ని ప్రతిభ నుంచి రూపకల్పన చేశామని, ఈ విగ్రహం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు జరిగిన దీర్ఘకాల పోరాటాన్ని ప్రజల త్యాగాలను జానపద సంస్కృతిక వారసత్వాన్ని మరింత చేసే శాశ్వత దినంగా భావించ పడుతుందని అన్నారు. పెద్ద పల్లి కలెక్టరేట్‌ను సందర్శించే ప్రజలను ఆకట్టుకునేలా విగ్రహ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడం జరుగుతోందని, పనుల నాణ్యతలో ఎలాంటి లోపాలు లేకుండా అధికారుల పర్యవేక్ష ణలో నిర్మాణం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్ర మంలో జిల్లా పరిపాలన అధికారి బి. ప్రకాష్ , ఆర్ అండ్ బి ఈ ఈ బావ్ సింగ్, అన్ని శాఖల జిల్లా అధికారు లు, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ నుంచి క్రిస్టియన్‌గా మారిన వ్యక్తి నామినేషన్‌పై అభ్యంతరం



పెద్దపల్లి :పెద్దపల్లి జిల్లా ఓదెల మండలంలోని కొలనూరు గ్రామ సర్పంచ్ స్థానానికి సంబంధించిన రిజర్వేషన్ వివాదం తీవ్ర చర్చనీయాంశ మైంది. ఎస్సీ రిజర్వేషన్ కేటాయించిన ఈ స్థానంలో ఎస్సీ మాదిగ వర్గం నుంచి క్రైస్తవ మతంలోకి మారిన వ్యక్తి ఎస్సీ సర్టిఫికెట్‌తో నామినేషన్ దాఖలు చేయడంపై గ్రామస్థుడు శంకరయ్య అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ మేరకు మంగళవారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో కొలనూరు గ్రామానికి చెందిన శంకరయ్య తెలిపిన వివరాల ప్రకారం, పల్లె కనకయ్య అనే వ్యక్తి ఎస్సీ మాదిగ వర్గానికి చెందినప్పటికీ మతం మార్చుకుని క్రిస్టియన్ గా ఉన్నారు. అయినప్పటికీ ఆయన ఎస్సీ మాదిగ సర్టిఫికెట్‌ను ఉపయోగించి సర్పంచ్ పదవికి నామినేషన్ వేశారని ఆరోపించారు.ఈ అక్రమాన్ని తాను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ వివరాలను ఆర్డీఓ, ఎంఆర్ఓ అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు శంకరయ్య పేర్కొన్నారు. క్రిస్టియన్‌గా మారి ఉన్నప్పటికీ ఎస్సీ సర్టిఫికెట్‌తో పోటీకి దిగడం నిబంధనలకు విరుద్ధమని, అధికారులు తక్షణమే ఈ సర్టిఫికెట్‌ను పరిశీలించి ఆయన నామినేషన్ను రద్దు చేయాలని కోరారు. భవిష్యత్తు లో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# చిత్తూరు జిల్లాలో ఘోర రోడ్డుప్రమాదం.. ముగ్గురు మృతి

పుత్తూరు నగరి మండలం, వీకేఆర్ పురం వద్ద రెండు కార్లు ఎదురెదురుగా ఢీ కొన్నాయి. తిరుచానూరు నుంచి తిరుత్తణి కి వెళ్ళుతున్న ఓ కారును , చెన్నై నుంచి తిరుపతి కి వస్తున్న కారు ఎదురెదురుగా ఢీ కొన్న ఘటనలో ముగ్గురు మృతి చెందారు. మృతుల్లో తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయం పోటు విభాగంలో విధులు నిర్వహించే శంకర్, సంతానం అనే ఇద్దరు పరిచారికలు గా గుర్తించారు. మరో కారు లో చెన్నై కి చెందిన మరో వ్యక్తి మృతి చెందాడు. ఘటనలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి.. స్థానికులు సాయంతో పోలీసులు క్షతగాత్రులను నగరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. నగరి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాలను పంచనామా నిమిత్తం నగరి ఏరియా ఆసుపత్రికి తరలించారు.

## బాపట్లలో దొంగల ముఠా హల్చల్

బాపట్లలో దొంగలు హల్ చల్ చేసారు. స్థానిక రైలు పేట పార్కు ఎదురుబజార్ గల బావరాజుతోట ప్రాంతంలో ఆదివారం అర్ధరాత్రి ఇనప రాడ్లతో గృహాలను ధ్వంసం చేసి బీభత్సాన్ని సృష్టించారు. చలికాలం అర్ధరాత్రి కావడంతో ప్రజలు అప్రమత్తం అయ్యేసరికి దొంగల ముఠా తప్పించుకుంది. స్థానిక ప్రజలు పట్టణ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు సమాచారం. స్థానికులు తెలిపిన సమాచారం మేరకు ధ్వంసం చేసిన నాలుగు ఇళ్లల్లో మనుషులు ఎవరు లేకపోవడంతో ప్రాణాపాయం తప్పిందని ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.

## ఇందిరమ్మ చీరలో మంత్రి సురేఖ

హైదరాబాద్ ఫ్యూచర్ సిటీలో జరుగుతున్న గ్లోబల్ సమ్మిట్లో రెండో రోజు మంత్రి కొండా సురేఖ ప్రత్యేకంగా నిలిచారు. సదస్సుకు ఆమె ఇందిరమ్మ చీరలో హాజరయ్యారు. కాగా డ్వాక్రా మహిళలకు కోటి చీరలు ఇవ్వాలని రేవంత్ సర్కార్ నిర్ణయించిన సంగతి తెలిసిందే. మహిళా ప్రతినిధులు, అధికారులు కూడా ఈ చీరలను ధరించాలని ప్రారంభోత్సవం రోజున రేవంత్ కోరారు.

# పీఎస్ నుంచి పారిపోయిన గంజాయి స్మగ్లర్లు



హైదరాబాద్ పోలీస్ కస్టడిలో వున్నల గంజాయి స్మగ్లర్లు డోరును కట్ చేసి పారిపోయారు. హన్మకొండ జిల్లా కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో గంజాయి సరఫరా చేస్తున్న నలుగురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మంగళవారం తెల్లవారుజామున కంప్యూటర్ వద్ద ఉన్న డోరు కట్ చేసి, స్టేషన్లో ఉన్న తాళం లేని పాత బైక్పై ముగ్గురు నిందితులు తప్పించుకుని పారిపోయారు. పారిపోయిన వారి కోసం పోలీసులు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి గాలిస్తున్నారు.బ

## జింఖానా గ్రౌండ్స్ పోటెత్తిన క్రీడాకారులు

సికింద్రాబాద్.. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అండర్ 14 ఎంపిక నేపథ్యంలో జింఖానా గ్రౌండ్ కు క్రీడాకారులు భారీగా తరలివచ్చారు.దాదాపు 2000 మంది అండర్ 14 ఎంపిక కోసం జింఖాన మైదానానికి ఉదయాన్నే తరలి రావడంతో ఒక్కసారిగా ఉద్రిక్తత నెలకొంది.భారీగా క్రీడాకారులు తరలి రావడంతో జింఖానా మైదానం క్రీడాకారులతో జన సందేహంగా మారింది. క్రీడాకారులు తమ తల్లిదండ్రులతో సెలక్షన్స్ కోసం వచ్చారు. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ సెలక్షన్స్ కోసం ప్రకటన ఇచ్చి సరైన ఏర్పాట్లు చేయకపోవడం పట్ల క్రీడాకారులు వారి తల్లిదండ్రులు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ సరైన చర్యలు చేపట్టకపోవడం వల్ల ఉదయం నుండి క్యూలైన్లో పడిగాపులు కాస్తూ ఇబ్బందులు ఎదుర్కొన్నామని అన్నారు. సరైన భద్రత సిబ్బంది సైతం లేరని వెంటనే హెచ్సీఏ అధికారులు సెలక్షన్స్ కోసం వచ్చిన క్రీడాకారులకు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఉదయం 9 నుండి సాయంత్రం 5 గంటల వరకు సెలక్షన్స్ జరగనున్న నేపథ్యంలో పెద్ద ఎత్తున క్రీడాకారులు తరలివచ్చారు.

# నవంబర్ 29 కేసీఆర్ దీక్షా దివస్ లేకపోతే డిసెంబర్ 9 లేదు, డిసెంబర్ 9 లేకపోతే జూన్ 2 లేదు.

### తెలంగాణ ఉద్యమం అంటేనే కేసీఆర్ త్యాగం..
### ఆయన చేసిన పోరాట ఫలితమే నేటి తెలంగాణ
### తెలంగాణ భవన్ లో నిర్వహించిన విజయ్ దివస్ కార్యక్రమంలో
### మాజీ మంత్రి హరీష్ రావు



హైదరాబాద్ మంగళవారం నాడు తెలంగాణ భవన్ లో నిర్వహించిన విజయ్ దివస్ కార్యక్రమంలో మాజీ మంత్రి హరీష్ రావు పాల్గోన్నారు.

హరీష్ రావు మాట్లాడుతూ నా శవం మీద తెలంగాణ జెండా కప్పండని ప్రాణ త్యాగానికి తెగించి పోరాడిన గొప్ప నాయకుడు కేసీఆర్ అని అన్నారు.

కేసీఆర్ అంటే పోరాటం, కేసీఆర్ అంటే త్యాగం. రేవంత్ రెడ్డి అంటే వెన్నుపోటు, రేవంత్ అంటే ద్రోహం. సమైక్యవాదుల బాటలో నడుస్తూ రేవంత్ రెడ్డి తెలంగాణ అస్తిత్వాన్ని దెబ్బతీస్తున్నారు. తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చే హక్కు రేవంత్ రెడ్డికి లేదు.. అది పోరాటంలో పుట్టిన భావోద్వేగం. నాడు ఉద్యమకారులపై తుపాకీ పట్టుకున్న చరిత్రహీనుడు రేవంత్ రెడ్డి.. నేడు తల్లి విగ్రహాన్ని మారుస్తున్నారని ఆరోపించారు.

అమెరికాలో మన బిడ్డలను జైల్లో వేసిన ట్రంప్ పేరును హైదరాబాద్ రోడ్డుకు పెడతావా? ఇది భారతీయులను అవమానించడమే. నాడు తెలంగాణ వెనుకబడ్డది కాదు వెనుకబడేయబడ్డది.. నేడు రేవంత్ పాలనలో మళ్లీ వెనుకబాటుకు గురవుతోందని అన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో రాజీనామాలు చేయమంటే జిరాక్స్ పేపర్లు ఇచ్చి మోసం చేసిన వ్యక్తి రేవంత్ రెడ్డి.

ఉద్యమకారుల మీద రైఫిల్ పట్టుకొని బయలుదేరిన రైఫిల్ రెడ్డి ఆయన. అలాంటి వ్యక్తి నేడు తెలంగాణ తల్లి విగ్రహాన్ని మారుస్తూ చరిత్ర హీనుడిగా మిగిలిపోతున్నాడు. జై తెలంగాణ అనని, ఉద్యమంలో జైలుకు వెళ్ళని రేవంత్ రెడ్డికి తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చే హక్కు లేదు. ఎన్నికల ముందు తలరాతలు మారుస్తానని చెప్పి, ఇప్పుడు తెలంగాణ తల్లి విగ్రహాన్ని మారుస్తున్నాడు. చేసింది శూన్యం.. ఎరువుల కొరత తెచ్చాడు, విత్తనాల ధరలు పెంచాడు, కరెంటు కోతలు తెచ్చాడు, రైతుబంధు ఎగ్గొట్టాడు. రైతు బీమా డబ్బులు కూడా కట్టకుండా రైతులను గోస పెడుతున్నాడు.

కాకతీయ తోరణాన్ని, చార్మినార్ ను చిహ్నం నుంచి తొలగిస్తానంటాడు. రవీంద్ర భారతి కంటే రామోజీ ఫిలిం సిటీ గొప్పదని మాట్లాడి తెలంగాణ అస్తిత్వాన్ని దెబ్బతీస్తున్నాడని విమర్శించారు.

# కాంగ్రెస్ పార్టీ ద్వారానే గ్రామ స్వరాజ్యం

### గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మల్లి బాబు యాదవ్



**ఇల్లందు ప్రతినిధి డిసెంబర్ 9 (ప్రజాబలం)** కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో మంగళవారం నాడు గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచార పర్వం ప్రారంభమైంది. ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ డైరెక్టర్ రా%శీ% రెడ్డి గోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా ధరావత్ అనురాధను గెలిపించాలని ఇంటింటి ప్రచారంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు, కామేపల్లి మాజీ జెడ్పిటిసి మేకల మల్లిబాబు యాదవ్ పిఎసిఎస్ అధ్యక్షులు ధనియాకుల హనుమంతరావు మద్దినేని రమేష్ బాబు పాల్గొన్నారు. గ్రామపంచాయతీ 12వ వార్డు ధరావత్ లాలు, 7వ వార్డు మేకల మల్లికార్జునరావు, 9వ వార్డు ధనియాకుల బేబీ, ఎనిమిదవ వార్డు ధనియాకుల మాధవరావు కు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ ఈనాడు కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం మేనిఫెస్టోలో ఇచ్చిన మాటకు కట్టుబడి ఇందిరమ్మ ఇల్లు, మహిళలకు ఫ్రీ బస్సు సౌకర్యం, గ్రామాలలో ఉచిత కరెంటు సదుపాయం, రైతుబంధు లాంటి పథకాలను ప్రభుత్వం ఎంత నష్టాలలో ఉన్నప్పటికీ పేద ప్రజలకు పథకాలను అమలు చేస్తున్నారు. మనం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించుకుంటే గ్రామ స్వరాజ్యం ఏర్పడుతుందని, గతంలో కాంగ్రెస్ పార్టీ గెలిచినప్పుడు మాత్రమే గ్రామంలో అభివృద్ధి జరిగిందని,కాబట్టి ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీకి మద్దతు నుంచి అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ ఫతే మహమ్మద్ శీలం పుల్లయ్య, పాటిబండ ప్రసాదు, షేక్ రబ్బానీ పాషా,దొడ్ల వేణు భూక్య నాగేంద్రబాబు, బాదావత్ నాగరాజు, ఉప్పుగండ్ల వీరభద్రం జన్నారపు లింగయ్య, అంబడిపూడి అప్పయ్య ధరావత్ సేవలాల్, జక్కంపూడి వెంకటేశ్వర్లు, ధరావత్ హరిచంద్ర, బత్తుల ఉపేందర్ దుద్దుకూరి వెంకటేశ్వర్లు తోటకూరి భద్రయ్య, కొమినేని శ్రీను ధరావత్ రవి, నరేష్ సొట్టు, చల్ల హరి చల్ల మల్లయ్య, బానోత్ రామచంద్ర, ధరావత్ విన్ని బాబు, దూగుంట్ల వీరన్న మరియు తదితరులు పాల్గొన్నారు



# అంతర్జాతీయ అవినీతి వ్యతిరేక దినోత్సవ ప్రతిజ్ఞ.




**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 9 డిసెంబర్ 2025**ప్రపంచ అంతర్జాతీయ అవినీతి వ్యతిరేక దినోత్సవం సందర్భముగా మంగళవారం రోజున ది సిటిజన్స్ కౌన్సిల్ ఆధ్వర్యములో అవినీతికి వ్యతిరేకంగా, సమగ్రతతో, న్యాయ పరమైన, పారదర్శక సమాజమును నిర్మించడంలో తమ వంతు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయడం జరిగినది. ఈ సందర్భంగా అవినీతిపై యుద్ధం ప్రకటించడంలో భాగముగా అవినీతికి పాటు బడుతున్న అధికార, అనధికారుల భరతం పడతామని మణికొండ ప్రజానీకానికి తెలియ పరుస్తూ, ప్రభుత్వ అధికారుల వత్తిడితో కానీ, అనధికార రాజకీయ పరపతి గల నాయకుల వత్తిడితో కానీ ప్రజలను జలగలుగా పట్టి పీడిస్తున్న వారు ఎంతటి వారైనా, అట్టి సమాచారం మాకు అందించిన ఎడల సంబంధిత అధికారుల సహకారముతో కౌన్సిల్ తరపున వారికి వెన్ను దన్నుగా ఉంటూ, న్యాయ పరమైన చట్ట బద్ధతతో కూడిన సహాయ సహకారాలను అందిస్తామని కౌన్సిల్ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ తెలియ పరచారు. ఈ కార్యక్రమంలో బొమ్ము ఉపేంద్రనాథ్ రెడ్డి, మొహమ్మద్ ఆరిఫ్, అందే లక్ష్మణ్ రావు, దిలీప్ కక్కడ్, రామ్ సుబ్బరెడ్డి, శ్రీధర్, సుమనళిని, కుంభగల్ల ధనరాజ్, గుట్టమీది నరేందర్, దేవి ప్రియ, ఉదయ్, పాషా తది తరులు పాల్గొన్నారు.

# టిడబ్ల్యూజేఎఫ్ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడిగా కట్టెల మల్లేశం




**కూకట్పల్లి (ప్రజాబలం) డిసెంబర్ 09:**తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) మేడ్చల్ జిల్లా అధ్యక్షులుగా కూకట్ పల్లికి చెందిన సీనియర్ జర్నలిస్టు కట్టెల మల్లేశం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, సూరారంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవన్ లో ఆ సంఘం జిల్లా మూడవ మహాసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా జర్నలిస్టుల సమస్యలపై చర్చించిన మహాసభ అనంతరం జిల్లా నూతన కమిటీని ఎన్నుకుంది. ఆ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మామిడి సోమయ్య, కో కన్వీనర్లు తన్నీరు శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, ఐఎఫ్ డబ్ల్యూయుజె జాతీయ కార్యదర్శి ఆనంద్, జాతీయ కౌన్సిల్ సభ్యురాలు రమాదేవిల సమక్షంలో ఈ కమిటీ ఎన్నిక జరిగింది. నూతనంగా ఎన్నికైన టిడబ్ల్యూజేఎఫ్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు కట్టెల మల్లేశం మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటానని తెలిపారు. మొదటినుండి టీడబ్ల్యూజెఎఫ్ తీసుకున్న నిర్ణయాలే అన్ని జర్నలిస్టులు సంఘాలకు ఎజెండాలుగా మారాయి అన్నారు. ఏ రాజకీయ పార్టీలకు, ప్రభుత్వాలకు వత్తాసు పలకకుండా జర్నలిస్టుల సమస్యలపై పోరాటం చేస్తున్న ఏకైక సంఘం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ అన్నారు. రానున్న కాలంలో జిల్లాలో సంఘాన్ని మరింత బలోపేతం చేయడం కోసం కృషి చేస్తానని తెలిపారు.

# తెలంగాణ దీక్ష విజయ్ దివాస్



**కూకట్పల్లి (ప్రజాబలం) డిసెంబర్ 09:**కెసిఆర్ ఆమరణ దీక్షతో ఆనాటి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దిగివచ్చి తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించడం జరిగింది. బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు పిలుపు మేరకు కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్న ఆదేశాల మేరకు కూకట్పల్లి నియోజకవర్గ ఎస్ స్సి విభాగ అధ్యక్షులు బొట్టు విష్ణు ఆధ్వర్యంలో కూకట్ పల్లి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వై జంక్షన్ వద్ద ఉన్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి కెసిఆర్ చిత్రపటానికి కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తెలంగాణ రాష్ట్ర ఎమ్మెల్సీ కురుమయ్య నవీన్ రావు పాలాభిషేకం చేశారు ఈ కార్యక్రమానికి కూకట్ పల్లి నియోజకవర్గం దళిత నాయకులు మరియు వివిధ డివిజన్ నాయకులు పాల్గొనడం జరిగింది.

# తెలంగాణ సంస్కృతికి నిదర్శనం తెలంగాణ తల్లి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్




**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి డిసెంబర్ 09** : తెలంగాణ సంస్కృతికి నిదర్శనం తెలంగాణ తల్లి అని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం ఆవరణలో డి.సి.పి. ఎ.భాస్కర్,జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)పి.చంద్రయ్య,మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, ఇతర జిల్లా అధికారులతో కలిసి తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... తెలంగాణ సంస్కృతిలో ఆడబిడ్డకు ప్రత్యేకమైన స్థానం ఉంటుందని, మహిళను ఇంటి దేవతగా అభిమానిస్తారని తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...

తెలంగాణ సంస్కృతిలో కుటుంబంలో కొడుకు, కూతుళ్లలో ఆడబిడ్డకు ప్రత్యేక స్థానం ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం మహిళల సంక్షేమం,అభివృద్ధి కోసం అనేక పథకాలను అమలు చేస్తుందని తెలిపారు.ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా అనేక వ్యాపార రంగాలలో మహిళలను ప్రోత్సహిస్తూ ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు అందిస్తుందని, కుటుంబానికి యజమానిగా చేసి రేషన్ కార్డులు,గృహ జ్యోతి,500 రూపాయలకే గ్యాస్ సిలిండర్,ఉచిత బస్సు ప్రయాణం వంటి అనేక పథకాలను అమలు చేస్తుందని తెలిపారు. తెలంగాణ సంస్కృతికి ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు ఉందని,ఈ సంస్కృతిని భావితరాలకు అందించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు,సంబంధిత అధికారులు,స్వయం సహాయక సంఘాల మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# కవిత హైదరాబాద్ ఎమ్మెల్యేలపై గౌరవం లేకుండా మాట్లాడుతుంది ఎమ్మెల్యే మాధవరం

హైదరాబాద్ చరిత్ర హీనురాలు కవిత మా పై మాట్లాడే అర్హత లేదు..నీ చరిత్ర ఏంటి నీ బతుకు ఏంటి తమకు తెలుసని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. అయన ఎమ్మెల్సీ కవిత వ్యాఖ్యలపై మండిపడ్డారు. తెలంగాణ తెచ్చిన కేసీఆర్ కోసం హైదరాబాద్ ఎమ్మెల్యేలు కలిసి నడిస్తే బీ.టీ బ్యాచ్ అని అందరిపై ఫైర్ అయ్యారు.. తాము అందరం తెలంగాణ కోసం పని చేశాం. మూడు సార్లు ఎమ్మెల్యే గా గెలిచా. ఇలాంటి కుక్కలు చాలామంది ఇక్కడికి వచ్చి మొరిగి పోయారు..కేసీఆర్ పై అభిమానంతో మా ఎమ్మెల్యే లు మాట్లాడటం లేదని అన్నారు.నీ బండారం బయట పెడితే తెలుస్తుంది.. ఏ బంగారం షాపు వదలలేదు. నేను నీ వ్యక్తిగతం గురించి మాట్లాడితే తట్టుకోలేవు.. జాగ్రత్త నీ చిట్టా నా దగ్గర ఉంది ..పెద్ద ఆయన కోసం ఊరుకొంటున్న. మర్యాదగా చెపుతున్న జాగ్రత్త మాట్లాడాలి . పదేళ్లు పదవులు అనుభవించి ఇప్పుడు బిసి వాదం ఎత్తుకొన్నావు. కవిత ఉంటున్న ఇప్పటి ఇల్లు ప్రస్తుతం సీఎం రేవంత్ కి కూడా అంత పెద్ద ఇల్లు లేదు. ట్రక్ పార్కు గురించి ఏం తెలుసు.. కేపీహెచ్బీ లో స్వంత నిధులతో స్కూల్ మేము కడుతున్నాం..ఏం తెలుసు నీకని మండిపడ్డారు. ఇంకోసారి మా పార్టీ పై కానీ మా ఎమ్మెల్యేల పై కానీ మాట్లాడితే ఊరుకోను... హైదరాబాద్ ప్రజలను ఎలా కాపాడుకోవాలో మాకు తెలుసు. మేము ఉద్యమం చేశామని ఎప్పుడూ చెప్పుకోలేదని అన్నారు.

# పల్లెలలో ఏరులై పారుతున్న మద్యం.

**ఓటర్లకు తాగిన వానికి తాగినంత.**
**సర్పంచ్ అభ్యర్థులు ఖర్చుకు వెనుకాడడం లేదు.**
**గ్రామాలలో బెల్ట్ షాపులకు ఫుల్ గిరాకీ.**




**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** రాజన్న సిరిసిల్ల జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలు సందర్భంగా పల్లెలలో మద్యం ఏరులై పారుతుంది. గ్రామ సర్పంచ్ పదవికి వివిధ పార్టీలకు అనుబంధంగా ఉన్న అభ్యర్థులు గెలుపే లక్ష్యంగా ఓటర్లకు గాలం వేస్తున్నారు. ప్రస్తుతం గ్రామాలలో రబీ పంటల సీజన్ కావడంతో రైతులు చాలా మంది ప్రతిరోజూ ఉదయం తొమ్మిది గంటల నుండి 10 గంటల మధ్యలో వ్యవసాయ పనుల నిమిత్తం తమ తమ వ్యవసాయ క్షేత్రాలకు పోతుండడంతో, స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేస్తున్న అభ్యర్థులు ఉదయం 6 గంటలకు తమ తమ అనుచరులతో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తూ ఉదయం 10 గంటల వరకు పూర్తి చేసుకుంటున్నారు. ఓటర్లను తమ వైపు తిప్పుకోవడానికి ప్రతిరోజు ఉదయం ఎవరికీ కావలసినవి వారికి ఇస్తూ, ఉదయం టిఫిన్లు, టీలు, కాఫీలు, పగలు అనుచరులకు మద్యం ఏర్పాటు చేస్తున్నారు. సాయంత్రం రైతులు తమ ఇంటికి చేరుకోగానే మళ్లీ ఎన్నికల ప్రచారం రాత్రి 10 గంటల వరకు నిర్వహిస్తున్నారు. వివిధ కుల సంఘాల సభ్యులకు గ్రామస్తులకు ,చికెన్, మటన్, ఫిష్, మందు ఏర్పాటు చేసి ఓటర్లను ఆకట్టుకుంటున్నారు. రాత్రి సమయాలలో మహిళలకు కూల్ డ్రింక్స్, నాన్ వెజ్ సరఫరా చేస్తూ మాకే ఓటు వేయాలని ఓటర్లను ప్రసన్న చేసుకోవడానికి సర్పంచ్ అభ్యర్థులు పడరాని పాట్లు పడుతున్నారు. కొంతమంది సర్పంచ్ అభ్యర్థులు ప్రతిరోజు ఇంటింటికి బిర్యానీ పొట్లాలు కూడా పంపుతున్నారు. ఎన్నికలలో నిలబడ్డ సర్పంచ్ అభ్యర్థి ఏది చేస్తే దానికి మించి మరొక సర్పంచ్ అభ్యర్థి ఓటర్లకు థాయిలాలూ ఇస్తున్నారు.

ప్రతిరోజు ఓటర్లను ప్రసన్నం చేసుకున్న తెల్లవారితే ఓట్లు జరుగుతాయన్న సమయంలో ఏ అభ్యర్థి ఎన్ని రూపాయలు ఇస్తారో అని కొన్ని గ్రామాలలో కొంతమంది ఓటర్లు ఎదురుచూస్తున్నారు. ఏ అభ్యర్థి ఎక్కువ డబ్బులు ఇస్తే వారికి ఓటేసే పరిస్థితి బహిరంగంగా కనబడుతున్నది.

రేపు సర్పంచ్ ఎన్నికలు అనగా ఇవ్వాళ రాత్రి మద్యం ప్రతి ఇంటింటికి పంపిణీ చేయడానికి ఎన్నికలలో పోటీ చేస్తున్న అభ్యర్థులు లక్షల రూపాయలు వెచ్చించి తమకు అనుకూలంగా ఉన్న ఇండ్లలో మద్యాన్ని నిల్వ చేసి ఓటర్లకు పంచడానికి సిద్ధంగా ఉన్నారు.

అనధికారికంగా గ్రామాలలో నిర్వహిస్తున్న బెల్ట్ షాపులలో ప్రతిరోజు 20వేల నుండి 50 వేల రూపాయల వరకు మధ్యమ అమ్మకాలు జరుగుతున్నట్లు గ్రామస్తులు బహిరంగంగా చర్చించుకుంటున్నారు.

ఎన్నికలలో పోటీ చేస్తున్న అభ్యర్థులు మద్యం పంచిన, డబ్బులు పంచిన, ఏ ఓటరు ఎవరికి ఓటు వేస్తారో తెలియని అయోమయ పరిస్థితిలలో ఉన్నారు.

సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వ్యక్తి ఆ పదవికి అర్హుడా, కాదా, ప్రతిరోజు సర్పంచ్ గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటాడా, ఉండడా, గ్రామ అభివృద్ధి కంకణ బద్ధులై ఉంటాడా, ఉండడా, గ్రామ ప్రజల సమస్యలను, తమ సమస్యలుగా భావించి గ్రామాన్ని అభివృద్ధి చేసే వ్యక్తికి ఆలోచించి ఓటు వేయాలని ఆలోచన గ్రామాలలో కొంతమేరకే ఉంది అని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఏది ఏమైనా ఓటరు మహాశయులు ఎవరికి ఓటు వేస్తారో, ఎవరిని గెలిపిస్తారో, ఎవర్ని ఓటమి పాలు చేస్తారో, డిసెంబర్ నెల 11వ తేదీ, 14వ తేదీ, 17వ తేదీ సాయంత్రం ఫలితాలు తేలనున్నాయి.

# పంచాయతీ ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు

**మూడు విడతల ఎన్నికలకు జిల్లా పోలీసు శాఖ సర్వం సిద్ధం**
**శాంతియుత వాతావరణంలో ఎన్నికల నిర్వహణ పోలీస్ శాఖ ప్రధాన ధ్యేయం**
**జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల**



జిల్లాలో మూడు విడతలుగా జరగనున్న పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో, జిల్లా పోలీసు శాఖ తరఫున అన్ని భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తయ్యాయని జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, లిపారు. ఎన్నికలు శాంతియుతంగా, నిష్పక్షపాతంగా జరిగేలా ముందస్తు చర్యల భాగంగా రౌడీ షీటర్లు, అపరాధ ప్రవర్తన కలిగిన వ్యక్తులపై ఇప్పటికే బైండోవర్ చర్యలు చేపట్టినట్లు ఎస్పీ పేర్కొన్నారు. జిల్లాలోని ప్రతి గ్రామంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం ద్వారా ప్రజల్లో నమ్మకం పెంపొందించడమే కాకుండా పోలీసు హాజరు, కట్టుదిట్టమైన భద్రతా చర్యలను ప్రజలకు స్పష్టంగా చాటిచెప్పామని తెలిపారు. ఎన్నికల సమయంలో పోలింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేక పహారా, క్రమశిక్షణ చర్యలు అమలు చేయబడతాయి. నిఘా బృందాలు, స్ట్రైకింగ్ ఫోర్స్, మొబైల్ టీమ్‌లు పరస్పర సమన్వయంతో పనిచేసేలా పక్కా ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. అభ్యర్థులు, కార్యకర్తలు మరియు ఓటర్లు ఎన్నికల నియమాలను తప్పనిసరిగా పాటించాలని ఎస్పీ సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డా. జానకి షర్మిల, ఐపీఎస్ మాట్లాడుతూ...

"శాంతియుత వాతావరణంలో పంచాయతీ ఎన్నికల నిర్వహణ మా ప్రధాన ధ్యేయం. ప్రజలు ఎలాంటి భయాందోళన లేకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి." అని తెలిపారు.

**తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన తల్లి సోనియా గాంధీ**
**రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**
**ధర్మపురి లో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు**

ధర్మపురి, :తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన తల్లి సోనియా గాంధీ అని రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ, దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆన్నారు.సోనియా గాంధీ జన్మదినోత్సవ వేడుకలు ధర్మపురి మండల కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో ఎస్సీ,ఎస్టీ, దివ్యాంగుల శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంపిణీ చేశారు.ఆనంతరం మంత్రి అడ్లూరి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన తల్లి సోనియా గాంధీ అని పేర్కొన్నారు. ప్రత్యేక రాష్ట్ర హామీని నిలబెట్టుకున్న నాయకురాలని అన్నారు. దేశం కోసం త్యాగాలు చేసిన కుటుంబానికి చెందినవారని, నిబద్ధత కలిగిన నాయకురాలని కొనియాడారు.దేశ ప్రధాని అయ్యే అవకాశం వచ్చినా, దేశ హితాన్ని దృష్టిలో పెట్టుకుని డా. మన్మోహన్ సింగ్‌ను ప్రధానమంత్రిగా చేశారని గుర్తు చేశారు. సోనియా గాంధీ లేకుంటే తెలంగాణ ఉండేదే కాదని గత ముఖ్యమంత్రి కేసీఆర్ అన్న వ్యాఖ్యలను ప్రస్తావించారు.తెలంగాణను దేశంలో అగ్రస్థానానికి తీసుకెళ్లడంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ ద్వారా విదేశీ పెట్టుబడులు తీసుకురావడంలో సీఎం ప్రత్యేకంగా శ్రమిస్తున్నారని చెప్పారు.గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల పాలుచేసిందని విమర్శించారు. అయినప్పటికీ రాష్ట్రాన్ని ఆర్థికంగా నిలబెట్టేందుకు ప్రస్తుత ప్రభుత్వం ప్రయత్నిస్తోందని తెలిపారు. ప్రస్తుతం నెలకు రూ.6 వేల కోట్ల వడ్డీ భారం పడుతోందని వెల్లడించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 60 వేల మంది నిరుద్యోగులకు నియామక పత్రాలు అందించామని చెప్పారు. గత పదేళ్లుగా అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు రేషన్ కార్డులు కూడా ఇవ్వలేదని వ్యాఖ్యానించారు.పేదలకు సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత ప్రస్తుత ప్రభుత్వానిదని, కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని అన్నారు.దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌ను సీఎం రేవంత్ రెడ్డి నిర్వహిస్తున్నారని తెలిపారు. మరో 20 ఏళ్లలో తెలంగాణ అభివృద్ధి దిశగా ఈ సమ్మిట్ నిర్వహిస్తున్నామని చెప్పారు.ఇందిరమ్మ ఇండ్లపై విమర్శలు చేసిన బీఆర్ఎస్ నేతలపై మండిపడ్డారు. పేదలకు ఇండ్లు ఇస్తూ, ప్రతి సోమవారం నిధులు విడుదల చేస్తున్నామని స్పష్టం చేశారు. గత సీఎం, వారి కుటుంబ సభ్యులు ఫామ్ హౌజులు, బంగ్లాల నిర్మాణాలకే పరిమితమయ్యారని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వివిధ హోదా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# పాత, కొత్త తేడా లేదు... అందరినీ కలుపుకుపోతాం

**రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో అన్ని డివిజన్లను గెలుచుకుంటాం**
**పనిచేసే వారందరికీ పార్టీలో సముచిత స్థానం**
**ఖమ్మం ప్రెస్ క్లబ్ 'మీట్ ది ప్రెస్' లో సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి**




**ఖమ్మం ప్రతినిధి డిసెంబర్ 9 (ప్రజాబలం)** పాత కొత్త అనేది ఏమీ లేదు పార్టీలో ఉన్న వారందరినీ కలుపుకు పోతాం సమన్వయంతో పని చేస్తాం. రాబోయే కాలంలో ఖమ్మం నగరంలో కాంగ్రెస్ పార్టీని మహోన్నత శక్తిగా తయారు చేస్తామని సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి పేర్కొన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్– టీయూడబ్ల్యూజే (ఐజేయు) ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన ' మీట్ ద ప్రెస్ ' కార్యక్రమంలో దీపక్ చౌదరి పలువురు జర్నలిస్టులు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు.

రానున్న కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపుకు మీ వ్యూహం ఏమిటి..?

కాంగ్రెస్ నాయకులందరినీ కలుపుకుపోయి సమన్వయంతో పని చేస్తా. ఇప్పటికే నేను సిటీ అధ్యక్షులుగా నియమితులైన దగ్గర నుండి నగరంలో పాతతరం కాంగ్రెస్ కార్యకర్తలను నాయకులను, కొత్తతరం నాయకులను అందరినీ కలుస్తూ పార్టీ ఎదుగుదల గురించి చర్చించడం జరిగింది. కార్యకర్తల సమస్యలను అడిగి తెలుసుకుంటున్నాను. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేపడుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలను ఇంటింటికీ తీసుకుపోతాం.... రాపోయే కార్పొరేషన్ ఎన్నికల్లో 100% ఫలితాలను సాధిస్తాం.

ఖమ్మం నగర పరిధిలో నామినేటెడ్ పోస్టుల భర్తీ కి చర్యలు..?

ఇది నా పరిధిలోనిది కాదు అయినా పార్టీ దృష్టికి ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తాను.

నగరంలో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉంది ఎలా అధిగమిస్తారు..?

ఇది కూడా నా పరిధిలోనిది కాదు పెరుగుతున్న జనాభా నేపథ్యంలో ట్రాఫిక్ సమస్య కూడా పెరుగుతోంది. ఈ సమస్యను కూడా ఇటు అధికారులు అటు మంత్రి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తా.

ఇందిరమ్మ ఇండ్లకు డబ్బులు వసూలు చేశారని విమర్శలు ఉన్నాయి..? ఇంకా కొంతమంది అర్హులకు ఇండ్లు రాలేదు. దీనిపై మీ కామెంట్..?

ఇందిరమ్మ ఇండ్లకు డబ్బులు వసూలు చేశారనేది అవాస్తవం. విడతలవారీగా అందరికీ ఇందిరమ్మ ఇండ్లు వస్తాయి. ఇది ఒక విడతతో ఆగే పథకం కాదు. ప్రభుత్వం ఇండ్లు లేని నిరుపేదలందరికీ ఇండ్లు ఇవ్వాలనేది గొప్ప సంకల్పంతో పని చేస్తోంది. కావున అర్హులైన పేదలందరికీ ఇండ్లు వస్తాయి. ఆందోళన చెందవద్దు ఖమ్మం నగరంలోని దేవాలయ కమిటీలలో అధికార పార్టీ నాయకులకే నామినేటెడ్ పదవులు ఇస్తారా..? లేదా అనాదిగా దేవాలయంలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న వారికి ప్రాముఖ్యతను ఇస్తారా..?

ప్రభుత్వం నామినేటెడ్ పదవులకు కసరత్తు చేస్తోంది.. ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదు. తప్పకుండా పని చేసే వారికి న్యాయం జరుగుతుంది.

నగర కమిటీ పూర్తిస్థాయి నియామకం ఎప్పుడూ




ఉంటుంది..?

నేనింకా ప్రమాణ స్వీకారమే చేయలేదు. అధ్యక్షుడిగా నియమితులైన తర్వాత పంచాయతీ ఎన్నికలు వచ్చాయి. రఘునాధపాలెం మండలంలో ప్రచారం చేస్తున్నాను... త్వరలోనే పూర్తిస్థాయి కమిటీ ఏర్పాటు చేయడం జరుగుతుంది.

నగర అభివృద్ధిపై మీ అభిప్రాయం. వచ్చే ఎన్నికల్లో ఎన్ని డివిజన్లు గెలుస్తారు..?

ఖమ్మం నగరంలో శరవేగంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఖమ్మం సర్వతోముఖాభివృద్ధి జరుగుతుంది. ఖమ్మానికి మణిహారం తీగల వంతెన, పర్యాటక ప్రాంతంగా ఖమ్మం ఖిల్లా రోప్ వే, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులు, మెడికల్ కాలేజ్ నూతన భవన నిర్మాణం పనులు జరుగుతున్నాయి. రాష్ట్రానికే ఆదర్శంగా దేశములో రెండోదిగా ఖమ్మం వ్యవసాయ మార్కెట్ పనులు నగరంలో ముమ్మరంగా కొనసాగుతున్నాయి. నగరంలో నిరంతర తాగునీటి సరఫరా కోసం పనులు జరుగుతున్నాయి. ఇంకా రోడ్ల విస్తరణ, డ్రైనేజీల నిర్మాణం, తదితర మౌలిక సదుపాయాల కల్పన జరుగుతోంది. దీంతో తప్పకుండా కార్పొరేషన్ ఎన్నికల్లో అన్ని డివిజన్లను గెలుచుకుంటాం గత కార్పొరేషన్ ఎన్నికల ఫలితాల్లో కొంత గలాటా జరిగింది. ముందు గెలిచినట్టు ప్రకటించినప్పటికీ కొన్ని అవాంతరాల తదనంతరం ఓడిపోయినట్టు ప్రకటించారు అందులో మీరు కూడా ఉన్నారు. దీనిపై మీ కామెంట్..? జరిగిపోయిన వాటి గురించి చర్చ అవసరంలేదు. మా ప్రభుత్వ హాయాంలో అత్యంత పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించడం జరుగుతుంది.

మీ గురించి చెప్పండి..?

నేను ఎన్.ఎస్.యు.ఐ విద్యార్థి సంఘంలో తొలుత చేరాను. నాదెండ్ల భాస్కరరావు పని చేస్తున్న సమయంలో పార్టీలో చేరాను. 2003 ఖమ్మం టౌన్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీగా, జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధిగా, రాష్ట్ర కాంగ్రెస్ కార్యదర్శిగా, 2016లో కార్పొరేటర్ గా ఎన్నికయ్యాను. 2019లో ఖమ్మం నగర వర్కింగ్ ప్రెసిడెంట్గా ఏఐసీసీ నియమించింది. 2025లో కార్పొరేషన్ ప్రెసిడెంట్ గా నియమితులయ్యాను ముందుగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడిగా అడిగాను. జిల్లాలో నెలకొన్న పరిస్థితుల కారణంగా నగర కాంగ్రెస్ అధ్యక్షుడిగా అవకాశం ఇచ్చారు. ఏ పదవి అనేది ముఖ్యం కాదు. అప్పగించిన పనిని సమర్థవంతంగా నిర్వర్తిస్తే తప్పకుండా పార్టీ గుర్తిస్తుంది ఈ మీట్ ద ప్రెస్ కార్యక్రమంలో టియుడబ్ల్యుజె (ఐజేయూ) జిల్లా అధ్యక్షకార్యదర్శులు ఏనుగు వెంకటేశ్వరరావు, మైసా పాపారావు, జాతీయ కౌన్సిల్ సభ్యులు నలజాల వెంకట్రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాటేటి వేణుగోపాల్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సామినేని మురారి, హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు కనకం సైదులు, ఎలక్ట్రానిక్ మీడియా కార్యదర్శి మహేందర్, యూనియన్ జిల్లా కోశాధికారి శివానంద, జిల్లా ఉపాధ్యక్షుడు పి.సత్యనారాయణ, యూనియన్ నగర అధ్యక్ష కార్యదర్శులు చెరుకుపల్లి శ్రీనివాస్, ఎన్ జనార్ధనాచారి, కోశాధికారి ఏలూరి వేణు, ప్రెస్ క్లబ్ కోశాధికారి కళ్యాణ్ చక్రవర్తి, పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

# కె.సి.ఆర్ దీక్షా వల్లే తెలంగాణ రాష్ట్రం.తెలంగాణ రాష్ట్ర ప్రకటన డిసెంబర్ 9

వనపర్తి విజయ దివాస్.విజయ దివాస్ సందర్భంగా డాక్టర్.బి.ఆర్.అంబేద్కర్ నివాళులు అర్పించిన .మాజీ మంత్రి.

విజయ దివాస్ డిసెంబర్ 9 సందర్భంగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి డాక్టర్.బి.ఆర్ అంబేద్కర్ కి పూలమాలలు సమర్పించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ

కె.సి.ఆర్ సచ్చోడో తెలంగాణ వచ్చాడో అంటూ నవంబర్29నుండి డిసెంబర్ 9 వరకు చేసిన ఆమరణ దీక్షతో కేంద్రం తెలంగాణ ప్రకటన చేసిందని, కె.సి.ఆర్. రణబేరీ,ఆత్మార్పణకు సంకల్పించిన రోజు కాబట్టి డిసెంబర్9నీ విజయ దివాస్ గా జరుపుకుంటున్నామని అన్నారు. డిసెంబర్9తర్వాత ఎన్నో ఒడిదొడుకులు,నిర్బంధాలు ఎదుర్కొని కె.సి.ఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి అభివృద్ధిలో అగ్రభాగాన నిలిపారని కొనియాడారు. దేశ చిత్రపటంలో మాయమైన తెలంగాణ రాష్ట్రాన్ని దేశానికి దిక్సూచిగా మార్చిన ఘనత కె.సి.ఆర్ ది అని అన్నారు. ఆంధ్ర నాయకులు చెప్పు చేతలలో తెలంగాణ కాంగ్రెస్. తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలను ఆంధ్రకు తాకట్టు పెట్టేవిధంగా రేవంత్ రెడ్డి పాలన ఉన్నదనికె.సి.ఆర్ ఆమరణ దీక్ష,అమరవీరుల త్యాగాల వల్ల వచ్చిన రాష్టం నేడు తిరోగమన దశలో ఉందని ఇది భావితరాలకు ప్రమాదకరం అని ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణలో సుపరిపాలన కావాలంటే మళ్ళీ కె. సి.ఆర్ సర్కార్ రావాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమములో మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సామూహిక శబరిమలై యాత్ర



**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 9 డిసెంబర్ 2025**మంగళవారం రోజున మణికొండ భారత రాష్ట్ర సమితి పార్టీ యువజన విభాగం అధ్యక్షుడు సంగం శ్రీకాంత్ స్వామి, తిరుమల్ రెడ్డి (18వ పడి) పి.సునీల్, సురేందర్, సంగం ప్రశాంత్, ఆదర్శ్, సారియా, రేవంత్ యాదవ్, నితీష్ యాదవ్, మనోజ్, నిఖిల్ రాజ్ లు అకుంఠిత దీక్షతో మండల రోజులు పూజలు నిర్వహించి మణికొండ పాత ఊరు ఆంజనేయ స్వామి ఆలయంలో శరణగోశలతో కూడిన ఇరుముడిదారణ కావించి తత్ పర్యంతం ల్యాంకో హిల్స్ రహదారిలో గల హనుమంతుని ఆలయంలో సామూహిక బిక్ష చేసి శబరిమలై అయ్యప్ప కొండ యాత్రకు బయలుదేరు సమయములో సీతారాం ధూళిపాళ, కుంబగళ్ళ ధనరాజ్, గుట్టమీది నరేందర్, ఉపేంద్రనాథ్ రెడ్డి, అందె లక్ష్మణ్ రావు, సుమనళిని, భారత్ రెడ్డి తదితరులు వీడ్కోలు పలికారు.

# ప్రజా పాలన - ప్రజా విజయోత్సవాలు

**మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం డిసెంబర్ 09:**ప్రజా పాలన - ప్రజా విజయోత్సవాలు లో భాగంగా మంగళవారం మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం(ఐడిఓసి) ఆవరణలో ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, డిఆర్ఓ హరిప్రియ, ఆర్డిఓలు ఉపేందర్ రెడ్డి, శ్యాంప్రకాష్, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.తెలంగాణ సాంస్కృతిక కళాకారులు ఆలపించిన ప్రభుత్వ ప్రజా పాలన, సంక్షేమం పై పాడిన పాటలు అందరిని ఎంతగానో అలరించాయి.





# జిల్లా ప్రధాన న్యాయమూర్తిని కలిసిన వేములవాడ బార్ కార్యవర్గం



**వేములవాడ (ప్రజాబలం దినపత్రిక) డిసెంబర్ - 09**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన న్యాయమూర్తి రెండు నెలలు సెలవుపై అమెరికా వెళ్లి తిరిగి వచ్చి బాధ్యతలు చేపట్టిన పి. నీరజను వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం ఆధ్వర్యంలో కార్యవర్గం మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి, రాజన్న లడ్డు ప్రసాదం అందజేశారు. వారు వేములవాడ కోర్టుకు సంబంధించిన పలు సమస్యలను న్యాయమూర్తి దృష్టికి తీసుకెళ్లగా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కటకం జనార్ధన్, నాగుల సంపత్ కుమార్, గుజ్జే మనోహర్, కనికరపు శ్రీనివాస్ గంప మహేష్, కనపర్తి రాజశేఖర్, గుడిపెల్లి మహేష్, లేడీ రిప్రజెంటివ్ జక్కుల పద్మ లు ఉన్నారు.

## తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించిన కలెక్టర్

వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉద్యమ స్ఫూర్తిని, రాష్ట్ర వైభవాన్ని చాటే పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ అనంతరం, జిల్లా కలెక్టర్ సమక్షంలో అధికారులు, ఉద్యోగులు, విద్యార్థులు "తెలంగాణ ఆత్మగౌరవాన్ని పరిరక్షించుకుంటామని, బంగారు తెలంగాణ నిర్మాణంలో భాగమవుతామని" ప్రతిజ్ఞ చేశారు. అనంతరం జరిగిన సాంస్కృతిక వేదికపై కళాకారులు తెలంగాణ పౌరుషాన్ని, చరిత్రను గుర్తుచేసే నృత్యాలు, పాటలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, అదనపు కలెక్టర్లు, లింగ్య నాయక్ జిల్లా స్థాయి అధికారులు, ఉద్యోగులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మీఇంటి ఆడ బిడ్డగా గ్రామ అభివృద్ధికై మీ ముందుకు వస్తున్న

## నన్ను గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధిలో ముందంజలో ఉంచుతా. కొర్పోల్ కాంగ్రెస్ అభ్యర్థి హేమలత మైపాల్ రెడ్డి.




**అందోల్ నియోజకవర్గంప్రతినిధి డిసెంబర్ 09 (ప్రజాబలం ) సంగారెడ్డిజిల్లా:**చౌటకూర్,మండల్ కొర్పోల్, ఎన్నికలలో ముఖ్యమైన ఎన్నికలంటే గ్రామపంచాయతీ ఎన్నికలే రాష్ట్రానికి గుండెకాయ లాంటివని చెప్పుకోవచ్చు, రాష్ట్రానికి సీఎం ఎలాగో, పల్లె పల్లె గ్రామాలకు సర్పంచులు సీఎంలే వారు చెప్పిందే వేదం అని చెప్పుకోక తప్పదు, సర్పంచుల పదవీకాలం ముగిసిన,ఎన్నికలు జరగడంలో ఆలస్యం జరుగుతూ వచ్చింది,ఎట్టకేలకు ఉన్నత న ా ్య య ి ం న ా ్ధ న ా ల ం , తీర్పునివ్వడంతో,గ్రామపంచాయతీ,సమర పోరు మొదలైంది, స్థానిక ఎన్నికల్లో మీఇంటి బిడ్డగా మీ ముందుకు వస్తున్న యువతకు అవకాశం ఇవ్వాలనీ ఆమె అన్నారు. ఆందోల్ నియోజకవర్గం లో చౌటకూర్,మండలం లో ఉన్న కొర్పోల్ ,గ్రామంలో హేమలత మైపాల్ రెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో నిలిచారు. ఈ గ్రామంలో కాంగ్రెస్ నుండి బరిలోకి దిగిన హేమలత మైపాల్ రెడ్డి,ఆశీర్వదిస్తే అభివృద్ధి చేసి చూపిస్తామని ఆమె అన్నారు.

# ఆదరించి గెలిపించండి గ్రామ అభివృద్ధి చేస్తా



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి డిసెంబర్ 09 (ప్రజాబలం ) సంగారెడ్డి జిల్లా:**ఆదరించి గెలిపిస్తే గ్రామ అభివృద్ధికి తోడ్పడతానని,కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అందోల్ నియోజకవర్గ పరిధిలోని టేక్మాల్ మండలం కాదులూర్,గ్రామ సర్పంచ్ అభ్యర్థి, బోయిన స్వరూప రాణి,ఓటర్లను కోరారు, స్థానిక సంస్థలఅభ్యర్థి ఎన్నికల్లో భాగంగా మంగళవారం ఎన్నికల ప్రచారజోరు కొనసాగుతుంది,ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి స్వరూప రాణి, మాట్లాడుతూ,ప్రజా ప్రభుత్వ ప్రజా పాలనలో, ఎన్నో సంక్షేమ పథకాలతో పాటు రాష్ట్రం ఎంతో అభివృద్ధి జరుగుతుందన్నారు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం,ఇచ్చిన హామీలను నెరవేర్చి దిశగా ముందుకు కొనసాగుతుంది అన్నారు గ్రామ ప్రజలు మద్దతు తెలుపుతూ తనకు ఓటు వేసి సర్పంచుగా గెలిపిస్తే గ్రామ అభివృద్ధితోపాటు ప్రభుత్వ సంక్షేమ ఫలాలను అందరికీ అందే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు......

# కూకట్పల్లి లో సోనియాగాంధీ 79వ జన్మదిన వేడుకలు.. బండి రమేష్



**కూకట్పల్లి (ప్రజాబలం) డిసెంబర్ 09:** కూకట్పల్లి నియోజకవర్గంలో పార్టీ నాయకులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు.నియోజకవర్గం పార్టీ కార్యాలయం హేమదుర్గ భవన్ లో టిపిసిసి ఉపాధ్యక్షుడు జహీరాబాద్ పార్లమెంటు నియోజకవర్గం కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ఆధ్వర్యంలో భారీగా హాజరైన కాంగ్రెస్ కార్యకర్తల ఆనందోత్సాహాల మధ్య గొప్పగా జరిగాయి. రమేష్ కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచారు .ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ సోనియా గాంధీ గొప్ప మానవతా మూర్తి అని తెలంగాణ ఇవ్వడం వల్ల పార్టీ ప్రయోజనాలకు పెద్ద ఎత్తున నష్టం జరుగుతుందని తెలిసినా ఇక్కడ ప్రజల మనోభావాలను గౌరవించి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసి సోనియా గాంధీ గొప్ప త్యాగం చేసిందని కొనియాడారు. ప్రత్యేక రాష్ట్రం ఇస్తే తమ పార్టీని కాంగ్రెస్ పార్టీలో విలీనం చేస్తానని కెసిఆర్ సోనియా అమ్మను నమ్మించి మోసం చేశారని రమేష్ ధ్వజమెత్తారు.డైనమిక్ సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ అన్ని రంగాల్లో సర్వతోముఖాభివృద్ధిని సాధిస్తుందన్నారు.గత పాలకుల కారణంగా సంపన్నమైన రాష్ట్రం అప్పుల పాలైన వాటిని తీపిస్తూ ఎన్నికల హామీలను రేవంత్ రెడ్డిగారు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు.హైదరాబాద్ ను ప్రపంచ పటంలో సగర్వంగా నిలబెట్టేందుకు రేవంత్ విశేష కృషి చేస్తున్నారని రమేష్ కితాబునిచ్చారు.విద్య వైద్యరంగంలో పేద ప్రజలకు పెద్ద ఎత్తున లబ్ధి చేకూరేలా రేవంత్ రెడ్డి చర్యలు తీసుకున్నారు అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, బ్లాక్ అద్యక్షులు, మార్కెటింగ్ కమిటీ మెంబెర్స్, టెంపుల్ కమిటీ మెంబర్స్ , డివిజన్ అధ్యక్షులు, బ్లాక్ మహిళా అధ్యక్షురాలు, డివిజన్ మహిళా అధ్యక్షురాలు,యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, మైనారిటీ నాయకులు, ఎస్సీ సెల్ నాయకులు, బీసీ సెల్ నాయకులు,సేవ్ దళ్ నాయకులు ఎస్సీ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఏపీకి 8 మంది ఐఏఎస్ అధికారుల కేటాయింపు

న్యూఢిల్లీ కేంద్ర ప్రభుత్వం 2024 బ్యాచ్ కు ఎంపికయిన 179 మంది ఐఏఎస్ అధికారుల్లో 8 మందిని ఆంధ్రప్రదేశ్ కి కేటాయించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి కేంద్ర సిబ్బంది, శిక్షణ వ్యవహారాల శాఖ లేఖ రాసింది. రాష్ట్రకేడర్ కు కేటాయించినవారిలో బన్నా వెంకటేష్, ఏఆర్ పవన్ తేజ (ఆంధ్రప్రదేశ్), కె.ఆదిత్యశర్మ, చింతకింది శ్రవణ్ కుమార్ రెడ్డి (తెలంగాణ), హరిఓం పాండియా (రాజస్థాన్), నమ్రతా అగర్వాల్ (హరియాణా), ప్రియ (ఢీల్లీ), సుయష్ కుమార్ (ఉత్త రప్రదేశ్)లు ఉన్నారు. ఏపీ స్వరాష్ట్రంగా ఉన్న చెన్నంరెడ్డి శివగణేష్ రెడ్డిని ఏజీఎంయూటీ, పి.సురేష్ ను ష్ను తెలంగాణ కేడర్ కు కేటాయించారు.

## ఎమ్మెల్యే భర్త వ్యాఖ్యలపై దుమారం

సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి భర్త దయానంద్ వ్యాఖ్యలపై దుమారం రేగింది. ఎమ్మెల్యే సపోర్ట్ లేకపోతే ఒక్కరోడ్డు అయినా వేస్తారా అంటూ ఛాలెంజ్ వేసారు. బీఆర్ఎస్ అభ్యర్థులకు అభివృద్ధి చేసే దమ్ము, ధైర్యం ఉంటే, కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థులు పోటీ నుంచి తప్పుకుంటారంటూ వ్యాఖ్యలు చేసారు. దయానంద్ వ్యాఖ్యలు ప్రత్యర్థులను బెదిరించేలా ఉన్నాయని బీఆర్ఎస్ ఆరోపించింది. ఇది రాచరికమా? ప్రజాస్వామ్యామా అంటూ బీఆర్ఎస్ నేతలు

# కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యం

## పేదోడి సొంతింటి కల కాంగ్రెస్ నెరవేర్చింది



**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి డిసెంబర్ 9 (ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి/రేషన్ కార్డ్ పొందిన లబ్ధిదారులకళ్ళలో ఆనందం ప్రజల సంక్షేమం కాంగ్రెస్ పార్టీ తోనిసాధ్యమవుతుందని,నమ్మకంతో పార్టీలోచేరికలు,కాంగ్రెస్ లో చేరిన బిఆర్ఎస్ మాజీ ఉపసర్పంచ్ కనిగరి రాజు, దుగ్గని రంగయ్యకాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తుమ్మల సురేష్ యాదవ్,తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన తర్వాత ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు అభివృద్ధిని చూసి ప్రజలు కాంగ్రెస్ పట్ల ఆకర్షితులవుతున్నారు అని ప్రతిపక్ష పార్టీలోని నాయకులు సైతం ప్రజల సంక్షేమం కాంగ్రెస్ తోటి సాధ్యమవుతుంది, కాంగ్రెస్ పార్టీలో చేరడానికి ముందుకు వస్తున్నారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తుమ్మల సురేష్ యాదవ్, మాజీ గ్రంథాలయ చైర్మన్,ఎస్ కే ఆర్ ట్రస్టు వ్యవస్థాపకులు, డాక్టరేట్ అవార్డు గ్రహీత,సనగారి కొండల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు గూడెం రాములు యాదవ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కృష్ణారెడ్డి,సీనియర్ నాయకులు సుభాష్ యాదవ్, మర్పల్లి సర్పంచ్ అభ్యర్థి రామేశ్వర్ లు పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మర్పల్లి గ్రామానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ మాజీ ఉపసర్పంచ్ కనిగిరి రాజు, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు దుగ్గని రంగయ్య, సీనియర్ నాయకుల,సమక్షంలో అధ్యక్షుడు తుమ్మల సురేష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. పేద బడుగు బలహీనవర్గాల అభివృద్ధి కొరకు కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తుందని అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్రంలో ప్రజా పాలన సాగుతుందన్నారు. వికారాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా, రాష్ట్ర స్పీకర్గా ఉన్న గడ్డం ప్రసాద్ కుమార్ మర్పల్లి మండలం పై ప్రత్యేక చొరవ చూపి అధిక నిధులు కేటాయిస్తున్న అన్నారు. దీంతో రాష్ట్రంలోనే ఆదర్శ మండలం గా నిర్మాణం అవుతుందన్నారు. ప్రజలకు ఏ కష్టం వచ్చినా వెన్నంటే మన ప్రియతమ నాయకుడు ప్రసాద్ కుమార్ అండగా నిలబడతారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి ఓట్లు అడగాలన్నారు. అధికార పార్టీకి ఓట్లు వేసి గెలిపించినట్లయితే గ్రామ అభివృద్ధి వేగంగా జరుగుతుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉప్పరి నాగేష్,దివాకర్, జాఫర్, గౌసో ద్దీన్,తాజుద్దీన్, శేఖర్, రాములు, పెంటయ్య, వసంత్, నవీన్, మొగిలి గారి రాచన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## పట్లూర్ సర్పంచ్ అభ్యర్థి సునీల్ కు ఓటేసి గెలిపించే బాధ్యత మీది, అభివృద్ధి చేసే బాధ్యత మాది



**వికారాబాద్ నియోజకవర్గం డిసెంబర్ 9(ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి/పట్లూర్ బి ఆర్ఎస్ అభ్యర్థి బానోత్ సునీల్ గెలుపు పక్క అని మాజీ సర్పంచ్ దేవరదశి ఇందిరా అశోక్ మర్పల్లి మైనారిటీ సెల్ అధ్యక్షులు షఫీ తెలిపారు పదేళ్ల సుదీర్ఘ పాలనలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు సిసి రోడ్లు అండర్ డ్రైనేజీ ఫార్మేషన్ రోడ్లు పల్లె ప్రకృతి వనాలు పట్లూర్ గ్రామానికి అందాదా మూడు కోట్ల వరకు నిధులు మంజూరు చేసిన ఘనత కెసిఆర్ ప్రభుత్వమని తెలిపారుకుటుంబానికి పెద్దకొడుకులా కేసీఆర్ చేసిన సేవలు సంక్షేమ పథకాలు అభినందనీయమని మరపురాని సేవలని ప్రజా క్షేమం కొరకు యువత మేలుకొరకు కెసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ ప్రజల కోసం అహర్నిశలు ఆలోచించి కష్టపడి ప్రజల ముందుకు తెచ్చిన సంక్షేమ పథకాలు చిరస్మరణీయమని తెలిపారు ప్రచార కార్యక్రమంలో పెద్ద మనుషులు అమ్మమ్మ లాంటి వయస్సున్న వాళ్లు నెలసరి కనీస అవసరాలకు మొదటి వారంలోనే నాకు పింఛన్ ఇచ్చేవారని ఆయన నూరేళ్లు చల్లగా ఉండాలని ప్రజలు దీవెన హారతులు పలికినట్టు తెలిపారు పట్లూర్ సర్పంచ్ అభ్యర్థి సునీల్ గెలుపు దిశగా అన్ని వర్గాల ప్రజలు గులాబీ జెండా విజయం వరిస్తుందని మాజీ సర్పంచ్ దేవరదశి ఇందిరా అశోక్ మర్పల్లి మైనార్టీ సెల్ అధ్యక్షులు షఫీ , రవి, బషీర్, నర్సింలు,గ్రామ ప్రజలు పెద్దలు యువకులు తెలిపారు



## వేములవాడలో ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీ జన్మదిన వేడుకలు వేములవాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో తెలంగాణ చౌక్ చెక్కపల్లి బస్టాండ్ లో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో వేములవాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సాగరం వెంకటస్వామి, చిలుక రమేష్, కూరగాయల కొమురయ్య, పాత సత్యలక్ష్మి, బొజ్జ భారతి, నూగురి లక్ష్మి, నిత్యానందరావు, పులి రాంబాబు గౌడ్, ఇప్ప పూల అజయ్, పుల్కం రాజు, గూడూరు మధు, అన్నారం శ్రీనివాస్, వస్తాది కృష్ణ, సాబీర్, పీర్ మమ్మద్, ముప్పిడి శ్రీధర్, కోలకాని రాజు, కొక్కుల రాజు, నాగుల రాము, నాగుల విష్ణు, నాగుల మహేష్, అరుణ్ తేజ చారి, రజాక్, రాజేశం, తిరుపతి, చంద్రశేఖర్, ప్రకాష్, అంజయ్య, సాగర్, భాను, రాజు తదితరులు పాల్గొన్నారు.

# కొంషట్ పల్లిలో ఓటిసి గెలిపించే బాధ్యత మీది , అభివృద్ధి చేసే బాధ్యత నాది, అన్న మన్నె సుధాకర్




**వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి డిసెంబర్,9(ప్రజాబలం)వికారాబాద్ జిల్లా :**మర్పల్లి /మండల పరిధిలోని కొంషట్ పల్లి గ్రామంలో ఇంటింటి ప్రచారం కార్యక్రమంలో పాల్గొన్న మన్నె సుధాకర్ కత్తెర గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని తెలిపారు, మా గ్రామంలోని ప్రతి చెల్లి పెళ్లి కానుకగా 10, 116 కానుక పెద్దన్నయ్యగా ఇస్తానని సర్పంచ్ అభ్యర్థి మన్నె సుధాకర్ తెలిపారు, తాగునీరు, రోడ్లు పారిశుధ్యం వీధి దీపాలు డ్రైనేజీ సిసి రోడ్లుగ్రామ అభివృద్ధి కార్యక్రమాల్లో నా వంతు కృషి చేస్తానని సభముఖంగా గ్రామ ప్రజలకు తెలియపరుస్తా ఉన్నాను. అన్ని వర్గాల ప్రజలు మమేకమై భ్రమరతం పడుతూ ఆహ్వానిస్తున్నరని తెలిపారు అదేవిధంగాప్రజలు అందరూమమేకమై ప్రచార కార్యక్రమానికి ఉత్సాహం చూపుతున్నట్లు అన్ని వర్గాల వారు మమేకమై ప్రచార కార్యక్రమానికి బ్రహ్మరథం పడుతున్నట్లు తెలిపారుగెలుపు పక్కగా ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ ప్రజలు నేను చేసిన సేవ కార్యక్రమాలు గ్రామ ప్రజలు గుర్తించి నాకు ఒకసారి అవకాశం ఇచ్చి గెలిపిస్తే గ్రామాన్ని అన్ని రంగాలో అభివృద్ధి పరుస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దలు నాయబ్ గౌడ్ విలేజ్ ప్రెసిడెంట్ వీరేశం గౌడ్ సర్పంచ్ అభ్యర్థి మనే సుధాకర్ గ్రామ ప్రజలు గ్రామ పెద్దలు యువకులు మహిళా సోదరులు ప్రచార కార్యక్రమంలో భారీ ఎత్తున పాల్గొనాలని సర్పంచ్ అభ్యర్థిని మనే సుధాకర్, కత్తెర గుర్తుకు ఓటు వేసిభారీ మెజార్టీ గెలిపించాలని తెలిపారు.




## బద్ది పోచమ్మ ఆలయానికి పోటెత్తిన భక్తులు




**వేములవాడ (ప్రజాబలం దినపత్రిక ) డిసెంబర్ - 09**వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ దేవాలయం అయిన బద్ది పోచమ్మ ఆలయానికి మంగళవారం రోజున భక్తులు పోటెత్తారు. అమ్మవారిని దర్శించుకునేందుకు క్యూ లైన్ లో గంటల తరబడి వేచి ఉండి భక్తి శ్రద్ధలతో అమ్మవారికి బోనంతో పాటు నైవేద్యాన్ని సమర్పించి మొక్కులను తీర్చుకున్నారు. ఆలయ అధికారులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తల ఎత్తకుండా సౌకర్యాలను సమకూర్చారు.

## రాజన్న ఆలయ 14 రోజుల హుండీ లెక్కింపు.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** దక్షిణ కాశీగా ప్రసిద్ధి పొందిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ 14 రోజుల హుండీ లెక్కింపు మంగళవారం రోజున నిర్వహించడం జరిగింది.

ఇట్టి హుండీ లెక్కింపులో రూపాయలు 1 కోటి, 29 లక్షల, 27 వేల, 470 రూపాయలు. (1,29,27,470).

మిశ్రమ బంగారం: 60 గ్రాముల 500 మిల్లి గ్రాములు.

వెండి: 3 కిలోల 800 గ్రాములు.

హుండీ లెక్కింపులో దేవస్థానం కార్యనిర్వాహధికారి రమాదేవి, ఏసి కార్యాలయ పరిశీలకులు రాజమౌళి, ఏఈఓ లు, పర్యవేక్షకులు, ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు. ఎస్పీఎఫ్ మరియు హోంగార్డు సిబ్బంది, భద్రత ఏర్పాట్లు చూశారు. మరియు ఆలయ సిబ్బందితోపాటు శ్రీ రాజరాజేశ్వర సేవా సమితి వారు ఉండి లెక్కింపులో పాల్గొన్నారు.

## గోడౌన్ లను ఆకస్మికంగా తనిఖీ చేసిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు




**ఖమ్మం ప్రతినిధి డిసెంబర్ 9 (ప్రజాబలం)** ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం పెద్ద తండా గ్రామంలోని గిడ్డంగుల సంస్థ గోడౌన్ లను రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు గోడౌన్ లలో ఉన్న సన్న బియ్యం నిల్వలను వారు పరిశీలించారు..ఆ సన్న బియ్యం రక్షణ భద్రతకు సంబంధించిన ఏర్పాట్లను వారు క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ ప్రాంతంలో నివాసం ఉంటున్న వారికి ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని గోడౌన్ లో పనిచేసే వారిని ఆదేశించారు

## పోస్టల్ బీమా పథకాలను సద్వినియోగం చేసుకోండి
## తక్కువ డబ్బులతో ఎక్కువ బీమా
## పోస్టల్ అవగాహన సదస్సులో సూపరింటెండెంట్ వీరభద్రస్వామి




**ఖమ్మం ప్రతినిధి డిసెంబర్ 9 (ప్రజాబలం)** తక్కువ ప్రీమియంతో ఎక్కువ బీమా పొందే పోస్టల్ ఇన్సూరెన్స్ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఖమ్మం పోస్టల్ డిపార్ట్మెంట్ సూపరింటెండెంట్ వీరభద్రస్వామి పేర్కొన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ కార్యాలయంలో టీయూడబ్ల్యూజే (ఐజేయు) ఖమ్మం ప్రెస్ క్లబ్ కమిటీ ఆధ్వర్యంలో నామా పురుషోత్తం అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన పోస్టల్ అవగాహన సదస్సులో వీరభద్రస్వామి మాట్లాడారు. తపాలా శాఖలో అమలవుతున్న సేవింగ్, ఇన్సూరెన్స్ పథకాలను వివరించారు. తక్కువ ప్రీమియంతో ఎక్కువ బీమాను పొందే అవకాశం తపాలా శాఖలో ఉందన్నారు. ఇక్కడ అమలవుతున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పథకాల ద్వారా కుటుంబానికి ఆర్థిక భద్రత ఉంటుందని అన్నారు. తపాలాశాఖ నుండి సేవింగ్స్, బ్యాంక్ అకౌంట్, రికరింగ్ డిపాజిట్ అకౌంట్, సుకన్య సమృద్ధి అకౌంట్ పథకాలు అమలవుతున్నాయన్నారు. సేవింగ్స్ బ్యాంక్ అకౌంట్ లో అకౌంట్ ను కేవలం 500 రూపాయలతో ప్రారంభించవచ్చని దీనివల్ల నాలుగు శాతం వడ్డీ, ఏటీఎం, నెట్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్ సౌకర్యం ఉంటుందన్నారు. దేశంలో ఎక్కడి నుండైనా పోస్ట్ ఆఫీస్ ద్వారా జమతో పాటు డ్రా చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. రికరింగ్ డిపాజిట్ ద్వారా వంద రూపాయలు మొదలుకొని ఎంత వరకైనా ఐదేళ్లపాటు జమ చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. సుఖన్య సమృద్ధి పథకం ద్వారా పదేళ్ల లోపు ఇద్దరు ఆడపిల్లలు ఉన్న వారు 250 రూపాయలతో ఖాతాను ప్రారంభించి 250 రూపాయల నుండి లక్షన్నర వరకు జమ చేయవచ్చని తెలిపారు. ఖాతా ప్రారంభించిన తేదీ నుండి 15 ఏళ్ల వరకు డబ్బులు జమ చేయాలన్నారు. ఆడపిల్లల వివాహం నాటికి నగదు డ్రా చేసుకోవచ్చు అని తెలిపారు. జర్నలిస్టులతో పాటు ప్రతి ఒక్కరికి యాక్సిడెంట్ పాలసీ వల్ల ఉపయోగం జరుగుతుందన్నారు. తొలుత 200 రూపాయలతో అకౌంట్ ఓపెన్ చేసి 550 రూపాయలు చెల్లిస్తే సంవత్సరానికి 10 లక్షల బీమా సౌకర్యం ఉంటుందన్నారు. 750 రూపాయలు చెల్లిస్తే 15 లక్షల వరకు ఇన్సూరెన్స్ ఉంటుందన్నారు. తపాలా జీవిత బీమా గ్రామీణ తపాలా జీవిత భీమా ప్రధానమంత్రి సురక్ష బీమా, ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన పథకాల ద్వారా అత్యధిక బీమా ప్రయోజనాలు పొందవచ్చని వారు తెలిపారు. ఈ సమావేశంలో టీయూడబ్ల్యూజే (ఐజేయు)రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టెకోల రాం నారాయణ మాట్లాడుతూ.. జర్నలిస్టులు తపాలా శాఖ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. ఇలాంటి అవగాహన సదస్సుల ద్వారా వ్యక్తితో పాటు కుటుంబాలకు కూడా ఎంతో ఉపయోగ ఉంటుందని పేర్కొన్నారు. అనంతరం పది మంది ఇన్సూరెన్స్ పాలసిలను తీసుకున్నారు. ఈ సదస్సులో పోస్టల్ డిపార్ట్మెంట్ ఖమ్మం మేనేజర్ రాజేష్, టీయూడబ్ల్యూజే (ఐజేయు) యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఏనుగు వెంకటేశ్వరరావు, మైసా పాపారావు ప్రెస్ క్లబ్ కోశాధికారి కళ్యాణ్ చక్రవర్తి, పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు

## ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడితే సహించభోం

### జోగిపేట ఏరియా ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్
### 11 మంది వైద్యులకు షోకాజ్ నోటిసులు జారీ
### జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి డిసెంబర్ 9 (ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా:**ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడితే సహించేది లేదని, నిర్లక్ష్యానికి మూల్యం చెల్లించక తప్పదని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, హెచ్చరించారు.మంగళవారం, జోగిపేట, ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు, ఈ సందర్భంగా ఆమె హాజరు రిజిస్టర్ ను పరిశీలించగా,పలువురు వైద్యులు విధులకు హాజరు కాకపోవడం పై కలెక్టర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు,

గైర్హాజరైన వైద్యులపై కలెక్టర్ సీరియస్,సిబ్బంది వివరాలను, డిప్యూటేషన్‌పై ఉన్న సిబ్బంది వివరాలను, కలెక్టర్ ఆరా తీసారు విధులకు గైరుహాజరైన 11, మంది,వైద్యులకు వెంటనే షోకాజ్ నోటీసులు జారీ చేయాలని డిసిహెచ్ఓ ను ఆదేశించారు,ఓపి, డయాలసిస్, ఐసియుతో, సహా అన్ని విభాగాలను ఆమె పరిశీలించారు. రోగులకు అందిస్తున్న సేవలు, పరికరాల వినియోగం, శుభ్రత, మందుల లభ్యత వంటి అంశాలపై, సమగ్రంగా సమీక్షించారు.ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న, కొంతమంది రోగులతో మాట్లాడి,ఆస్పత్రిలో అందుతున్న వైద్య సేవలపై అడిగి తెలుసుకున్నారు,ఈ సందర్భముగా కలెక్టర్ మాట్లాడుతూ,రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు, అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, ప్రభుత్వ ఆసుపత్రులలో పేద ,మధ్యతరగతి కుటుంబాలకు, ఎలాంటి ఆర్థిక భారం లేకుండా మెరుగైన వైద్య చికిత్సలు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు, ప్రైవేట్ ఆసుపత్రులకు ధీటుగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య చికిత్సలు అందిస్తున్నామన్నారు, రోగులకు వైద్య సేవలు అందించడంలో వైద్యులు, వైద్య సిబ్బంది,ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని,





చర్యలు తప్పవని స్పష్టం చేశారు,వైద్యవృత్తి ఎంతో పవిత్రమైనదని, ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల వైద్య సిబ్బంది స్నేహపూర్వకంగా వ్యవహరించాలని సూచించారు,

కలెక్టర్ వెంట రెవెన్యూ డివిజనల్ అధికారి పాండు,తహసీల్దార్ మధుకర్ రెడ్డి , తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడలోఘనంగా విజయ్ దివాస్ సంబరాలు.
## బి ఆర్ ఎస్ ఆధ్వర్యంలో పేదలకు పండ్లు పంపిణీ.





**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** డిసెంబర్ 9వ తేదీ చరిత్రలో నిలిచిపోయే రోజు, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు ప్రక్రియలో కీలక మలుపు తిరిగిన డిసెంబర్ 9వ తేదీని విజయ్ దివాస్ గా ఘనంగా నిర్వహించుకోవాలని భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ఇచ్చిన పిలుపుమేరకు వేములవాడ పట్టణంలోని బి ఆర్ఎస్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ చౌక్ లో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకుడు ఏనుగు మనోహర్ రెడ్డి, నిమ్మ శెట్టి విజయ్, రామతీర్థపు రాజులు మాట్లాడుతూ కేసీఆర్ చేపట్టిన అమర నిరాహార దీక్షకు తలొగ్గి, అప్పటి కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియను ప్రారంభిస్తున్నట్లు ప్రకటించిన రోజే డిసెంబర్ 9 అని నాయకులు గుర్తు చేశారు. ఆరోజున తెలంగాణ ప్రజలు రోడ్లపైకి వచ్చి బాణ సంచ కాల్చుతూ సంబరాలు జరుపుకున్నారని తెలియజేశారు. కెసిఆర్ 11 రోజుల అమరణ దీక్ష ఫలించిన డిసెంబర్ 9వ తేదీని విజయం సాధించిన రోజుగా భావించి, అందుకొరకే విజయ్ దివాస్ పేరుతో పండుగల జరుపుకున్నామని అన్నారు.2009 డిసెంబర్ 9వ తేదీ రోజే 60 సంవత్సరాల తెలంగాణ ఆకాంక్షకు కేసిఆర్ అమరణ నిరాహార దీక్ష వలన ఒక రూపం వచ్చిందని నాయకులు పునరుద్గాటించారు. అంతటి ఘనమైన చారిత్రక ఘట్టానికి మరోసారి స్మరించుకుంటూ, ఆనాడు కెసిఆర్ తెలంగాణ కోసం చేసిన త్యాగాన్ని గుర్తు చేస్తూ ప్రత్యేక రాష్ట్ర ప్రకటన సిద్ధించిన రోజును విజయ సూచికగా భావిస్తూ పింక్ బెలూన్లు గాలిలో ఎగరవేశారు. తదనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో ఆర్టికల్ 3ని పొందుపరచడం వల్లనే పార్లమెంట్లో బిల్లు ఆమోదించి నేడు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని ఆయనను స్మరిస్తూ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించామన్నారు.

అలాగే రాజన్న భక్తులకు,రాజన్న ఆలయ సమీపంలోని యాచకులకు పండ్లు పంపిణీ కూడా చేసామన్నారు. ఈ సందర్భంగా నాయకులు మీడియాతో మాట్లాడుతూ కేసీఆర్ దీక్ష, తెలంగాణ పోరాటం, విద్యార్థుల త్యాగాలను ప్రజలకు, భవిష్యత్తు తరాలకు గుర్తు చేయాలని పిలుపునిచ్చారు.2001 లో టీఆర్ఎస్ ఏర్పాటు చేసి డిప్యూటీ స్పీకర్ పదవికి, సిద్దిపేట ఎమ్మెల్యే పదవికి కేసిఆర్ రాజీనామా చేశారు.2004 లో టిఆర్ఎస్ తో కాంగ్రెస్ పార్టీ పొత్తు పెట్టుకుని అటు కేంద్రంలో, ఇటు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు. కానీ తెలంగాణ ఎక్కడిది అన్న కాంగ్రెస్ నాయకులు అవహేళన చేస్తే రెండు కేంద్ర మంత్రి పదవులకు, ఆరుగురు టిఆర్ఎస్ మంత్రులు రాజీనామా చేసి కరీంనగర్ ఎంపీకి రాజీనామా చేసి కేసీఆర్ కథన రంగంలోకి దూకి మళ్ళీ గెలిచి తెలంగాణ ప్రజల ఆకాంక్షను దేశ ప్రజలకు చాటిన నాయకుడు కేసీఆర్ అని గుర్తు చేశారు. అలాగే 2008,2010,2012 లో టిఆర్ఎస్ ఎమ్మెల్యేలతో రాజీనామా చేసి తెలంగాణ భావజాలాన్ని కేంద్ర ప్రభుత్వానికి, ఢిల్లీ నాయకుడికి అర్థమయ్యేలా పదవి త్యాగాలతో రాజకీయ ఉద్యమ పంతా కలిగిన కేసీఆర్ నాయకత్వం అన్నారు. కెసిఆర్ అమరణ దీక్ష నేపథ్యంలో తెలంగాణ ప్రకటన ఆలస్యం కావడం వలన శ్రీకాంతాచారి, కానిస్టేబుల్ కిష్టయ్యలతో పాటు 1200 ల మంది ప్రాణ త్యాగాలు చేశారని గుర్తు చేశారు. వారి చావులకు కారణం కాంగ్రెస్ పార్టీయే కారణమని విమర్శించారు. నాడు సీమాంధ్రకు చెందిన కొద్ది మంది ఎమ్మెల్యేలు ఉత్తుత్తి రాజీనామాలకు తలొగ్గి, డిసెంబర్ 23న తెలంగాణ ప్రకటనను వెనక్కి తీసుకున్నది కూడా నాటి కాంగ్రెస్ ప్రభుత్వం మేనని ఈ సందర్భంగా గుర్తు చేశారు. నాడు స్వరాష్ట్రం కోసం ఉస్మానియా విద్యార్థులు, తెలంగాణ ఉద్యోగులు, సకల జనులు బందులను, రోడ్లపై వంట వార్పు, మానవహారాలు చేసి తెలంగాణను నిర్బంధించి ఉద్యమ కార్యచరణ చేపట్టి జేఏసీగా కేసీఆర్ ఏర్పాటు చేసి, కెసిఆర్, కోదండరాం నాయకత్వంలో ఉద్యోగులు పెన్ డౌన్ చేసి 42 రోజులు సకల జనుల సమ్మె చేసి, తెలంగాణలో పాలనను సంభింపజేసి తదనంతరం తెలంగాణను సాధించుకున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ వెల్మ బాల్రెడ్డి, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు నరాల శేఖర్, గన్నమనేని రామారావు, ముద్రకోల వెంకన్న, గోలి మహేష్, జోగిని శంకర్, మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కమలాకర్ రెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గుడిసె సదానందం, బాలయ్య గౌడ్, వెంగళ శ్రీకాంత్ గౌడ్, మాసాల శ్రీనివాస్, నీరటి మల్లేశం, పులి రవి, సత్యనారాయణ రెడ్డి, అంజద్ పాషా, మంత సందీప్, అంజి, కమలాకర్, రఫిక్, బొజ్జ రమేష్, రాధా కిషన్, రాకేష్, షాహిద్, అసద్ , క్రాంతి, వకీల్ పాషా, మహేందర్ యాదవ్, సాయి కృష్ణ, గౌస్ బాబా, ప్రకాష్, దాసు, ఖలీల్, సాయి కృష్ణ, పందుల శ్రీనివాస్, వెంకట సాయి గౌడ్, మేడిపల్లి రాజు, కాసర్ల శ్రీనివాస్, కనపర్తి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడలో సిపిఆర్ చేసి నిండు ప్రాణాన్ని కాపాడిన ఏఆర్ కానిస్టేబుల్స్.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** మంగళవారం రోజున వేములవాడ పట్టణంలోని తిప్పాపూర్ బస్టాండ్ వద్ద హార్ట్ ఎటాక్ తో కుప్పకూలిన వ్యక్తికి సిపిఆర్ చేసి ప్రాణాలు కాపాడిన అక్కడే విధులు నిర్వహిస్తున్న ఏఆర్ కానిస్టేబుల్స్ గంగరాజు, శ్రీనివాస్. వేములవాడ మున్సిపల్ విలీన గ్రామమైన నాంపల్లి గ్రామానికి చెందిన రమేష్ (49) అనే వ్యక్తి తిప్పాపూర్ బస్టాండ్ వద్ద హార్ట్ ఎటాక్ తో కుప్పకూలగా అక్కడ విధులలో ఉన్న కానిస్టేబుల్స్ శ్రీనివాస్, గంగరాజు వెంటనే స్పందించి సిపిఆర్ చేసి వేములవాడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఏఆర్ కానిస్టేబుల్స్ చాకచక్యంగా వ్యవహరించడంతో రమేష్ ప్రాణాలతో బయటపడ్డారు. సిపిఆర్ చేసి వ్యక్తి ప్రాణాలు కాపాడిన కానిస్టేబుల్స్ శ్రీనివాస్, గంగరాజులను నెటిజన్లు అభినందిస్తున్నారు. హార్ట్ ఎటాక్ వచ్చిన వారికి తక్షణం సహాయపడేలా పోలీసులకు ఉన్నతాధికారులు ఇప్పించిన సిపిఆర్ శిక్షణ ఓ నిండు ప్రాణాన్ని నిలబెట్టింది.

ఏ ఆర్ కానిస్టేబుల్స్ శ్రీనివాస్, గంగరాజును రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గితే అభినందించారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com